teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 55 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 30 జూలై 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## నాసా–ఇస్రో నిసార్ మిషన్‌కు కౌంట్‌డౌన్ ప్రారంభం


05

# బీఆర్ఎస్ బీజేపీలో విలీనం నిజమేనా..?

## ఎంపీ రమేష్ ఆరోపణపై స్పందించడం లేదెందుకు..?

### పార్టీ విలీనంపై.. కనీసం క్లారిటీ ఇవ్వడం లేదు..!

### గుండెపై చేయివేసుకొని కేటీఆర్ క్లారిటీ ఇవ్వాలి

### కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్



తెలంగాణ మంత్రి సీతక్క బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సవాల్ విసిరారు. రెండు రోజుల క్రితం ఏపీ బీజేపీ ఎంపీ రమేష్ చేసిన ఆరోపణలో కేటీఆర్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.

02



# మరో పోరాటానికి సిద్ధం కావాలి

### రైతు సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలి

### పార్టీ నేతలతో సమావేశం..

### పలు అంశాలపై దిశానిర్దేశం

### బనకచర్ల ప్రాజెక్టుపై కేసీఆర్ కీలక వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరో, జూలై 29 (తీన్మార్ న్యూస్): బనకచర్ల ప్రాజెక్టుపై బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం పార్టీ నేతలతో సమావేశమైన కేసీఆర్ పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. రైతు సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని చెప్పారు. సాగు సంక్షోభాన్ని నివారించేందుకు

మిగతా 2 లో

# రాష్ట్రంలో ప్రైవేట్ వైద్య కళాశాలల్లో విజిలెన్స్ తనిఖీలు

### పలు విషయాలపై ఆరా తీస్తున్న విజిలెన్స్ అధికారులు




తెలంగాణ బ్యూరో, జులై 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని మెడికల్ కాలేజీలకు నేషనల్ మెడికల్ కమిషన్ హెచ్చరించిన విషయం తెలిసిందే. కాలేజీకి అనుమతులు, సీట్ల పెంపు, రెన్యువల్, రోగుల రికార్డుల విషయంలో నిబంధనలు


మిగతా 2 లో




## ప్రారంభమైన ఇండియా స్కిల్స్ కాంపిటీషన్ రిజిస్ట్రేషన్లు

వరల్డ్ స్కిల్స్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించనున్న విజేతలు


.. వివరాలు 2లో



## మూసీ నది ఆక్రమణలపై కొరడా ఝుళిపిస్తున్న హైడ్రా

పలు అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న హైడ్రా అధికారులు

.. వివరాలు 2లో



## నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌కు కొనసాగుతున్న వరద ప్రవాహం

నిండుకుండలా మారిన జలాశయం

590.00 అడుగుల సామర్థ్యంకు గాను 586.60 నమోదు

.. వివరాలు 2లో

# ప్రజల వద్దకు కాంగ్రెస్ పాదయాత్ర వాయిదా

### బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీ పర్యటనల నేపథ్యంలో నిర్ణయం


### ఆరు జిల్లాల్లో పాదయాత్రకు టీపీసీసీ షెడ్యూల్

### పల్లె నిద్ర, శ్రమదాన్‌లకు ప్రణాళిక



హైదరాబాద్, జులై 29 (తీన్మార్ న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పార్టీ నేతలు, కార్యకర్తలను సమాయత్తం చేసేందుకు ప్రజల వద్దకు కాంగ్రెస్ పేరుతో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ తలపెట్టిన పాదయాత్ర వాయిదా పడింది. ఈ నెల 31 నుంచి

మిగతా 2 లో



# హైదరాబాద్ మహానగర అభివృద్ధిపై సమీక్షా

### మున్సిపల్ శాఖ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం

### కాలుష్యరహిత అవసర సంస్కరణలు తీసుకురావాలి

హైదరాబాద్, జులై 29 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ మహానగర అభివృద్ధిపై మున్సిపల్ శాఖ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి బంజారా హిల్స్‌లోని కంట్రోల్ కమాండ్ సెంటర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో భాగంగా హైదరాబాద్ నగరాన్ని కాలుష్యరహితంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని అధికారులకు ఆయన

మిగతా 2 లో

### బీసీ రిజర్వేషన్ల సాధనకు

# 72 గంటల నిరాహార దీక్ష

### చేయనున్నట్లు ప్రకటించిన జాగృతి అధ్యక్షురాలు కవిత



హైదరాబాద్, జులై 29 (తీన్మార్ న్యూస్): బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆగస్టు 4,5,6 తేదీల్లో తాను 72 గంటల పాటు

# డిజిటల్ చెల్లింపుల్లో 85 శాతం యూపీఐ ద్వారానే

### అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ వెల్లడి

న్యూ ఢిల్లీ, జులై 29 (తీన్మార్ న్యూస్): దేశంలో జరుగుతున్న మొత్తం డిజిటల్ చెల్లింపుల్లో 85 శాతం యూపీఐ ద్వారానే నిర్వహించబడుతున్నట్లు అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ

మిగతా 2 లో




## భూవివాదం కేసులో సీఎం రేవంత్‌రెడ్డికి ఊరట

### పిటిషన్‌ను డిస్మిస్ చేసిన సుప్రీం కోర్ట్

### పిటిషనర్‌తో పాటు అడ్వకేట్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ

02



## ఒక్క సంతకం దూరంలో బీసీల 42 శాతం రిజర్వేషన్లు

### బీసీ బిడ్డలకు దక్కే అరుదైన అవకాశం

### ఛలో ఢిల్లీ కార్యక్రమానికి రూపొందించిన కార్యాచరణ

### ఎక్స్ ఖాతా వేదికగా మంత్రి కొండా సురేఖ ఆసక్తికర ట్వీట్

05



# బీఆర్ఎస్ "బీజేపీలో" విలీనం నిజమేనా..?

హైదరాబాద్, జులై 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మంత్రి సీతక్క బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సవాల్ విసిరారు. రెండు రోజుల క్రితం ఏపీ బీజేపీ ఎంపీ రమేష్ చేసిన ఆరోపణలో కేటీఆర్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ విలీనంపై బీజేపీ ఎంపీ చేసిన ఆరోపణలను కేటీఆర్ ఖండించక పోగా కనీసం క్లారిటీ కూడా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీతో కుమ్మక్కు కాలేదని కేటీఆర్ ఎందుకు చెప్పడం లేదని, అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క శాతం ఓట్లు తేడా వస్తే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓట్లన్నీ బీజేపీకి వెళ్లాయా అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై మాజీ మంత్రి కేటీఆర్ గుండెపై చేయివేసుకొని క్లారిటీ ఇవ్వాలని ఈ సందర్భంగా మంత్రి సీతక్క సవాల్ చేశారు. ఇదిలా ఉంటే ఫోర్త్ సిటీ లో సీఎం రేవంత్ రెడ్డి తో దోస్తాన చేసినందుకు ఎంపీ సీఎమ్ రమేష్ కు భూమి కేటాయించారని కేటీఆర్ ఆరోపించారు. ఈ ఆరోపణలపై ఎంపీ రమేష్ స్పందిస్తూ తన కంపెనీకి టెండర్ రూల్స్




ప్రకారం ల్యాండ్ కేటాయించారని క్లారిటీ ఇచ్చారు. అలాగే కేటీఆర్ తన ఇంటికి వచ్చి మరి వివిధ కేసుల్లో అరెస్టు కాకుండా ఉండేందుకు బీజేపీ పెద్దలతో మాట్లాడించాలని రిక్వెస్ట్ చేశాడని, బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం




చేసేందుకు కేటీఆర్ కోరగా తాను బీజేపీ పెద్దలతో మాట్లాడానని, పార్టీ విలీనానికి బీజేపీ అధిష్ఠానం అంగీకరించకపోవడంతో కేటీఆర్ తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడంటూ బీజేపీ ఎంపీ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## మరో పోరాటానికి సిద్ధం కావాలి



మొదటి పేజీ తరువాయి

పోరాటాలు ఉధృతం చేయాలని అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, ప్రధాని మోడీ ప్రయోజనాల కోసం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తహతహలాడుతున్నారని విమర్శించారు. స్వయంగా రాష్ట్ర ప్రయోజనాలు పణంగా పెట్టి ఏపీ ప్రయోజనాలు కాపాడుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల ప్రాజెక్టు వల్ల రాష్ట్రంలోని సాగునీటి రంగం గందరగోళంలో పడే అవకాశం ఉందని.. ఎట్టి పరిస్థితుల్లో దానికి ఒప్పుకోవద్దని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకొని తీరాల్సిందే అని బీఆర్ఎస్ నేతలకు పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగానే పక్కకు పెట్టారని అన్నారు. కన్నెపల్లి పంప్‌హౌజ్ వద్ద గోదావరి జలాలను ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు. అంతేకాదు.. రాష్ట్రంలో తీవ్రంగా యూరియా కొరత ఉన్నదని అన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు క్షేత్రస్థాయి పోరాటాల్లో కార్యోన్ముఖులను చేయాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉంటే.. ఇప్పటికే బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ కార్యాచరణ రూపొందించింది. తెలంగాణ భవన్‌లో మంగళవారం బీఆర్ఎస్ బీసీ నాయకుల సమావేశం జరిగింది. కాంగ్రెస్‌కు పోటీగా ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతిని కలవాలని బీఆర్ఎస్ హైకమాండ్ నిర్ణయం తీసుకుంది. అంతేకాదు.. ఆగస్టు 8వ తేదీన కరీంనగర్‌లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నిర్వహించడానికి ప్లాన్ చేసింది.

## రాష్ట్రంలో "ప్రైవేట్" వైద్య కళాశాలల్లో విజిలెన్స్ తనిఖీలు

మొదటి పేజీ తరువాయి

అమలు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే రాష్ట వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ వైద్య కళాశాలల్లో సోమవారం నుంచి విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. కళాశాలల్లో సీట్ల వివరాలు, ఫీజులు, స్టయిపెండ్, సిబ్బంది సాలరీలు, సౌకర్యాలపై విజిలెన్స్ ఆరా తీస్తున్నారు. మెడికల్ కాలేజీ అనుబంధ ఆస్పత్రుల్లో జరిగిన శస్త్రచికిత్సలు, సౌకర్యాలు కాన్పుల డేటా వివరాలను విజిలెన్స్ అధికారులు సేకరించే పనిలో ఉన్నారు. ప్రభుత్వ ఆదేశాలతో ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో తనిఖీల నిర్వహణ జరుగుతోంది. కాగా, నేషనల్ మెడికల్ కమిషన్ కొన్ని నిబంధనలను అమలు చేయనున్నట్లు సమాచారం. ప్రతి మెడికల్ కాలేజ్ తప్పనిసరిగా రోగుల రికార్డులను మెయింటైన్, ఆధార్ కార్డు ఆధారంగా వారి గుర్తింపులు నమోదు చేయడం, ఇన్ పేషెంట్ల వివరాలను డ్యూటీలోని వైద్యాధికారి తప్పని సరి సంతకం చేయాలి. ఎవరైనా తప్పుడు రికార్డు సమర్పిస్తే సంతకం చేసిన డ్యూటీ డాక్టర్ లేదా ఫ్యాకల్టీ లేదా కాలేజీ పూర్తి స్థాయిలో బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా మెడికల్ సీట్లలో స్థానికులకే ప్రాధాన్యం కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. స్థానికులకే అవకాశం దక్కేలా జీవో 33 ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విషయం తెలిసిందే. జీవో 33 ప్రకారమే కౌన్సెలింగ్ నిర్వహిస్తామని, హైకోర్టులో దాఖలు అయిన కేసును కొట్టేయాలని సుప్రీం కోర్టును రాష్ట్ర ప్రభుత్వం కోరనుంది.

## బీసీ రిజర్వేషన్ల సాధనకు 72 గంటల నిరాహార దీక్ష

మొదటి పేజీ తరువాయి

నిరాహార దీక్ష చేయబోతున్నానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ప్రభుత్వ అనుమతి కోరి దీక్షకు దిగుతానని ఒక వేళ అనుమతి ఇవ్వకుంటే ఎక్కడ కూర్చుంటే అక్కడే నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు. ఉమ్మడి రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహ సాధన కోసం తాను 72 గంటలు దీక్ష చేస్తే నాటి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం దిగివచ్చిందని గుర్తు చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడిన కవిత 2018 పంచాయతీ రాజ్ సవరణ చట్టాన్ని సవరణ చేస్తూ తెలంగాణ జాగృతి చేసిన డిమాండ్ తోనే రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసిందని చెప్పారు. తమిళనాడులో గవర్నర్ జాప్యం చేస్తే కోర్టుకు వెళ్లి తీర్పు తెచ్చుకున్నారని మరి తెలంగాణ ప్రభుత్వం గవర్నర్ వద్ద పెండింగ్ అంశంపై కోర్టుకు ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. గవర్నర్, రాష్ట్రపతి వద్ద ఉన్న పెండింగ్ బిల్లులపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్తే సానుకూల తీర్పు వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే కోర్టులో కేసు వేయాలని డిమాండ్ చేశారు.



### ఇది ఏమైనా సత్రం భోజనమా?

కాంగ్రెస్, బీజేపీకి ఉన్న ఒప్పందం కారణంగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోర్టుకు వెళ్లడం లేదని కవిత ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో కేసు వేయాలన్నారు. మేము ఢిల్లీలో చేసే ధర్నాకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అంటున్నారు. ఇదేమైనా సత్రం భోజనమా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అఫీషియల్ గా అఖిలపక్షంను ఢిల్లీకి తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు. అఖిలపక్షం ఢిల్లీకి రావాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు, అన్ని రాజకీయ పార్టీలకు ప్రభుత్వం లేఖలు రాయలన్నారు. పొన్నం ప్రభాకర్ బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం డ్రామా చేస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా శూన్యం అని రిజర్వేషన్ల విషయంలో బీజేపీ తప్పించుకుంటోందని విమర్శించారు. బీజేపీ బీసీ సీఎం, బీసీ పీఎం అంటున్న బీజేపీకీ బీసీలపై చిత్తశుద్ధి లేదన్నారు.

## ప్రజల వద్దకు కాంగ్రెస్ పాదయాత్ర వాయిదా

మొదటి పేజీ తరువాయి

ఆగస్టు 6వ తేదీ వరకు ఆరు జిల్లాల్లోని ఆరు నియోజకవర్గాల్లో పాదయాత్ర, శ్రమదానం కోసం సోమవారం టీపీసీసీ షెడ్యూల్ రిలీజ్ చేసింది. ఉమ్మడి రంగారెడ్డి, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లోని ఒక్కో నియోజకవర్గంలో 10 కి.మీ పాదయాత్రలో పాల్గొని ఆ రాత్రి అదే నియోజకవర్గంలో పల్లె నిద్ర, మరునాడు ఉదయం పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి పల్లెల్లో శ్రమదానం చేసేలా ప్లాన్ చేశారు. తర్వాత పార్టీ నేతలు, కార్యకర్తతలతో సమావేశమైన స్థానిక సమస్యలను అడిగి తెలుసుకునేలా షెడ్యూల్ రిలీజ్ అయింది. అయితే సోమవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన ఇక ఢిల్లీలోనే తేల్చుకోవాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. సీఎం, మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ఎంపీలంతా ఆగస్టు 5,6,7 తేదీల్లో ఢిల్లీకి తరలి వెళ్లనున్నారు. దీంతో పాదయాత్ర సమయంలోనే రిజర్వేషన్ల విషయంపై ఢిల్లీ పర్యటనలు ఉండటంతో మీనాక్షి నటరాజన్ తన పాదయాత్రను వాయిదా వేసుకున్నారు.

## ప్రారంభమైన ఇండియా స్కిల్స్ కాంపిటీషన్ రిజిస్ట్రేషన్లు

**న్యూ ఢిల్లీ, జులై 29 (తీన్మార్ న్యూస్):** నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ మంగళవారం ఇండియా స్కిల్స్ కాంపిటీషన్ 2025 కోసం రిజిస్ట్రేషన్ లింక్‌ను ప్రారంభించింది. భారతదేశంలోని అత్యంత ప్రతిభావంతులైన యువతను గుర్తించడం, పెంపొందించడం మరియు వారికి బహుమతులు ఇవ్వడం, అంతర్జాతీయ వేదికలపై దేశానికి ప్రాతినిధ్యం వహించడానికి మరియు వారి నైపుణ్యం మరియు నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఈ ద్వైవార్షిక పోటీ రూపొందించబడింది. ఈ పోటీ యువత వృత్తి విద్యలో కెరీర్‌లను కొనసాగించడానికి మరియు నేటి ఆర్థిక వ్యవస్థలో నైపుణ్యం కలిగిన పని యొక్క ప్రాముఖ్యతను గుర్తించడానికి ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పోటీలో 36 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల నుండి పాల్గొనేవారు పోటీపడే 63 నైపుణ్యాలు ఉంటాయి. ఈ పోటీ అన్ని భారతీయ పౌరులకు తెరిచి ఉంటుంది, పాల్గొనేవారు నిర్దిష్ట వయస్సు ప్రమాణాలను కలిగి ఉండాలి. కనీస వయస్సు 16 సంవత్సరాలు మరియు గరిష్ట వయోపరిమితి 25 సంవత్సరాలు. సైబర్ సెక్యూరిటీ, మెకాట్రానిక్స్ మరియు ఎయిర్‌క్రాఫ్ట్ నిర్వహణ వంటి కొన్ని అధునాతన సాంకేతిక నైపుణ్యాల కోసం, పాల్గొనేవారు జనవరి 1, 2001న లేదా ఆ తర్వాత జన్మించి ఉండాలి. ఆసక్తి ఉన్న వ్యక్తులు స్కిల్ ఇండియా డిజిటల్ హబ్ పోర్టల్‌లో లేదా దాని ద్వారా నమోదు చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ పూర్తి చేయడానికి చివరి తేదీ సెప్టెంబర్ 30. జాతీయ పోటీ విజేతలు వరల్డ్ స్కిల్స్ కాంపిటీషన్ 2026 మరియు ఇతర అంతర్జాతీయ వేదికలలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడానికి విస్తృతమైన శిక్షణ మరియు మార్గదర్శకత్వం పొందుతారు.

## మూసీ నది ఆక్రమణలపై కొరడా ఝుళిపిస్తున్న హైడ్రా

హైదరాబాద్, జులై 29 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లోని మూసీ నదిలో ఆక్రమణలపై హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. మూసి పరివాహక ప్రాంతంలోగల చాదర్ ఘాట్ బ్రిడ్జి నుంచి ఉస్మానియా ఆసుపత్రి వరకు పలు అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు తొలగిస్తున్నారు. ఈ ప్రాంతంలో ఎన్నో ఏళ్ల నుంచి తిష్టవేసి, మూసీని ఆక్రమించి, పలు నిర్మాణాలు చేపట్టి వాటిని ప్రయివేట్ బస్సులకు, లారీలకు కిరాయికి ఇస్తున్నట్టు, రాత్రిపూట ఈ నిర్మాణాల్లో అసాంఘిక కార్యకలాపాలు పాల్పడుతున్నట్టు స్థానికులు ఇటీవల హైడ్రాకు ఫిర్యాదు చేసారు. ఈ క్రమంలో మూసి పరివాహక ప్రాంతంలో విచారణ చేపట్టిన అధికారులు, ఆక్రమణలు నిజమేనని తేల్చారు. మంగళవారం ఉదయం నుంచి పోలీసు బందోబస్తు నడుమ మూసీని ఆక్రమించి వేసిన షెడ్డులను తొలగిస్తున్నారు. నగరంలోని చెరువులు, నీటి ప్రాంతాలు, మూసీ పరివాహక ప్రాంతంలో, ఇంకా ఏవైనా ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురైనట్టు గమనిస్తే నగర పౌరులు స్వచ్ఛందంగా హైడ్రాకు ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ రంగనాథ్ కోరారు.

## భూవివాదం కేసులో సీఎం రేవంత్‌రెడ్డికి ఊరట



హైదరాబాద్, జులై 29 (తీన్మార్ న్యూస్): గోపన్‌పెల్లి ప్రైవేట్ భూవివాదం కేసులో సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట దక్కింది. గతంలో ఇదే కేసుపై హైకోర్టులో రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు క్వాష్ చేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఎన్ పెద్దిరాజు సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్ ను సుప్రీంకోర్టు మంగళవారం డిస్మిస్ చేసింది. అలాగే పిటిషనర్‌తో పాటు అడ్వకేట్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. ఈ కేసు విచారణ సందర్భంగా పిటిషనర్ పెద్దిరెజుపై సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం తదుపరి విచారణ వచ్చే నెల 11 కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అసలు కేసు ఇదే 2016లో గోపన్ పల్లి గ్రామం లో ఉన్న సొసైటీకి చెందిన భూమిని ఆక్రమిం చడంతో పాటు అందులో ఉన్న భూముల ను జేసీబీలతో కూల్చే శారు. దీంతో పెద్దిరాజు అనే వ్యక్తి పోలీసులను ఆశ్రయించగా ఏ1 గా కొండల్ రెడ్డి, ఏ-2 గా ఈ లక్ష్మయ్య, ఏ-3 గా రేవంత్ రెడ్డిని చేర్చారు. 2020 లో రంగారెడ్డి జిల్లా ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టులో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టే యాలని రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయిం చాడు. దీంతో విచారణ జరిపిన హైకోర్టు ఈ ఘటన జరి గన సమయంలో రేవంత్ రెడ్డి సంఘటన స్థలంలో లేదని, ఆయనపై ఫిర్యాదు దారులు చేసిన ఆరో పణలకు సాక్ష్యాలు లేకపోవడంతో హైకోర్టు క్వాష్ చేసింది.

## డిజిటల్ చెల్లింపుల్లో 85 శాతం యూపీఐ ద్వారానే

మొదటి పేజీ తరువాయి




వెల్లడించింది. అయితే దీనిని మరింత సమర్థవంతంగా, వేగవంతంగా, డౌన్ టైమ్ లేకుండా కొనసాగేందుకు నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ సరికొత్త చర్యలతో ముందుకొచ్చింది. ఆగస్టు 1 నుంచి యూపీఐ చెల్లింపుదారుల విషయంలో వస్తున్న మార్పులు బ్యాంకులు, మర్చంట్ సంస్థలు, వినియోగదారులకు సంబంధించినవి. దీనిద్వారా యూపీఐ యూజర్లు రోజులో గరిష్ఠంగా 50 సార్లు మాత్రమే తమ అకౌంట్ బ్యాలెన్స్ చెక్ చేసుకునేందుకు అనుమతించబడతారు. అలాగే ఆగస్టు 1 నుంచి యూపీఐ ఆటోపే చెల్లింపుల విషయంలో నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ కొత్త టైమ్ స్లాట్ ఆధారిత విధానాన్ని అమలులోకి తీసుకొస్తోంది. దీని ప్రకారం రోజులో ఇష్టమ్నొచ్చిన సమయంలో ఈఎంఐ, యుటిలిటీ బిల్స్, సబ్ స్క్రిప్షన్ పేమెంట్స్ ఆటోపే ట్రాన్సాక్షన్లు జరగవు. వాటికి ప్రత్యేక సమయం కేటాయించబడనుంది. ఈ ప్రక్రియ యూజర్లకు సంబంధం లేకుండా బ్యాకెండ్ లో మార్పు చేయబడుతోంది. దీని ద్వారా రోజు మ్నొత్తంలో ప్రధానంగా పీక్ గంటల్లో అంతరాయాలను నివారించవచ్చని పేమెంట్ కార్పొరేషన్ వెల్లడించింది. ఇది యూపీఐ చెల్లింపు వ్యవస్థలపై రద్దీని తగ్గించి, పేమెంట్ ఫెల్యూర్లను నివారిస్తుంది.

### బయోమెట్రిక్ యూపీఐ పేమెంట్స్

రానున్న కాలంలో యూపీఐ చెల్లింపులకు పిన్ అవసరం లేకుండా బయోమెట్రిక్ లేదా ఫేషియల్ రికగ్నిషన్ విధానాలతో చెల్లింపులు నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నట్లు యూపీఐ పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లు చూస్తున్నారు. నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ కూడా దీనిని అమలు చేయటం ద్వారా భద్రతను పెంచటం, పిన్ దుర్వినియోగాలను నివారించటాన్ని పరిశీలిస్తోందని సమాచారం. అయితే ఇందులో ప్రజల బయోమెట్రిక్ డేటాను ఎలా సురక్షితంగా ఉంచుతారు, అవి పనిచేయని పక్షంలో పేమెంట్ చేసే విధానం వంటి వాటిపై అధ్యయనం కొనసాగుతోంది. పిన్ దుర్వినియోగం ద్వారా జరుగుతున్న మోసాలను దీని ద్వారా నివారించవచ్చని ఫిన్ టెక్ సంస్థలు భావిస్తున్నాయి.

## హైదరాబాద్ మహానగర అభివృద్ధిపై సమీక్షా




మొదటి పేజీ తరువాయి

సూచించారు. అదేవిధం గా రాబోయే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. నగర వ్యాప్తంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కోర్ అర్బన్ రీజియన్ లో కాలుష్య నియంత్రణకు శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. అందుకు సంబంధించి దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ, బెంగుళూరు, చెన్నై లాంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని తెలిపారు. హైదరాబాద్‌కు ఢిల్లీ పరిస్థితి రాకుండా పరిష్కార మార్గాలను సిద్ధం చేయాలని అందుకు మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.

## నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌కు కొనసాగుతున్న వరద ప్రవాహం

నల్గొండ, జులై 29 (తీన్మార్ న్యూస్): గత కొన్ని రోజులుగా ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌కు వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో జలాశయం నిండుకుండలా మారింది. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 590.00 అడుగులకుగాను జూరాల, శ్రీశైలం నుంచి ఇన్‌ఫ్లో 2,01,743 క్యూసెక్కులు వస్తుండడంతో ప్రస్తుతం 586.60 అడుగులకు చేరింది. దీంతో మంగళవారం ఉదయం 11:30 గంటలకు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సాగర్, మిర్యాలగూడ ఎమ్మెల్యేలతో కలిసి కృష్ణమ్మకు పూజలు నిర్వహించి, ప్రాజెక్టు 13, 14 గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. మొత్తం 8 (10, 11, 12, 13, 14, 15, 16, 17) 8 ఫీట్లు పైకి ఎత్తి 68 వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు దిగువ భాగంలో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ప్రజలెవరూ నదిలోకి వెళ్లవద్దని హెచ్చరించారు. ఇక సాగర్ గేట్లు ఎత్తడంతో కృష్ణమ్మను చూసేందుకు పర్యాటకులు నాగర్జున సాగర్‌కు క్యూ కడుతున్నారు. పాల పొంగులాంటి నీటి దృశ్యాలను తమ కెమెరాల్లో బంధించుకుంటున్నారు. కాగా, సాధారణంగా ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో సాగర్ జలకళను సంతరించుకుంటుండగా 18 ఏళ్ల తర్వాత తొలిసారి జులైలో సాగర్ గేట్లను ఎత్తటం విశేషం.



# ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

ఫెర్టిలైజర్ దుకాణాల్లో నిబంధనలు పాటించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, జూలై 29 (తీన్మార్ న్యూస్): ఎరువుల దుకాణాదారులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. హెచ్చరించారు. మంగళవారం వెంకటాపూర్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, కొనుగోళ్ల రిజిస్టర్ ను పరిశీలించారు. దుకాణాల్లోని ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సబ్సిడీ ఎరువులను దారి మళ్లించినా, బ్లాక్ మార్కెట్టుకు తరలించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పురుగుమందులు రైతులకు సరిపడ అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రతిరోజూ స్టాక్ వివరాలను వ్యవసాయ శాఖ వారికి తెలపాలని, రిజిస్టర్ లు సక్రమంగా పాటించాలని సూచించారు. దుకాణదారులు ఏ రైతుకు ఎంత పరిమాణంలో ఎరువులు ఇస్తున్నారనే వివరాలు తప్పక నమోదు చేయాలని అన్నారు. ఎరువులు, విత్తనాల స్టాక్ బోర్డును ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని, రైతు సమస్యను ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ డిస్ ప్లే చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు నిరంతరం ఫెర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఎరువులను ఎక్కువగా వాడడం వల్ల నేల స్వభావం దెబ్బతింటుందని, ఈ విషయాల పట్ల రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తూ తక్కువ పరిమాణంలో ఎరువులు వాడేలా అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు నానో యూరియా వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం. శైలజ, ఏ ఈ ఓ లు సుకుమార్, మహి పవన్, పి ఏ ఎస్ సీఈఓ శంకరయ్య, రమేష్, రైతులు ఐలయ్య, రజినీకర్, సురేష్ తదితరులు ఉన్నారు.

# మలేరియా, డెంగ్యూ వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలి

ఫ్రైడే - డ్రై డే పక్కాగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, జూలై 29 (తీన్మార్ న్యూస్): వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ వ్యాధుల నియంత్రణ పట్ల ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఇన్ వార్డును సందర్శించి, చికిత్స పొందుతున్న రోగులకు వైద్యాధికారులు అందిస్తున్న సేవలు, ఏ విధంగా ఉన్నాయని రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవుట్ పేషంట్ వైద్య సేవలకు రోజుకు ఎంతమంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారని, డ్రగ్స్టోర్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని, లేనియెడల జిల్లా కార్యాలయానికి ఇండెంట్ పెట్టి సమకూర్చుకోవాలని ఫార్మాసిస్టుకు సూచించారు. ఆరోగ్య కేంద్రంలో మానవ వనరుల కొరత ఏమైనా ఉన్నాయా అని డాక్టర్ను అడిగి తెలుసుకోనగా, ల్యాబ్ టెక్నీషియన్ ఖాళీగా ఉందని తెలిపారు. త్వరలోనే ల్యాబ్ టెక్నీషియన్ పోస్టును భర్తీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రిషిత ఆయుష్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పాషా, పి హెచ్ ఎన్ శోభ హెల్త్ సూపర్వైజర్ పుష్పకుమారి, ఫార్మసి ఆఫీసర్ రాజమణి, స్టాఫ్ నర్స్ మునెమ్మ రజిత, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ మొదటి, రెండవ సం విద్యార్థులకు ఇంగ్లీష్ ఫర్ బ్రిలియన్స్ పాఠ్య పుస్తకం

ప్రారంభిస్తున్నట్లు పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలు నిర్మల ప్రకటన



హనుమకొండ కేయు, జూలై 29 (తీన్మార్ న్యూస్): కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలల్లో డిగ్రీ మొదటి మరియు రెండవ సంవత్సరం విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరంనుంచి "ఇంగ్లీష్ ఫర్ బ్రిలియన్స్" మొదటి సంవత్సరం పాఠ్య పుస్తకం ప్రారంభించనుందని విశ్వవిద్యాలయ ఇంగ్లీష్ విభాగం పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలు పి. నిర్మల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రోజు విభాగంలో జరిగిన బోర్డు ఆఫ్ స్టడీస్ సమావేశంలో ఈ అంశాన్ని 20 క్రెడిట్లతో నూతన పాఠ్య ప్రణాళికలో భాగంగా తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కొత్త సిలబస్ గద్య భాగం, కవిత్వం, నటన, నాటకం, వ్యాకరణం, లెర్నింగ్, స్టడీ, రీడింగ్, రైటింగ్ నైపుణ్యాల అభివృద్ధికి సంబంధించిన అంశాలు ఉంటాయని వివరించారు. అవసరమైన పాఠ్యపుస్తకాలు వచ్చే వారం రోజుల్లో అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో విభాగాధిపతి డాక్టర్ ఆర్. మేఘనా రావు, బోర్డు ఆఫ్ స్టడీస్ సభ్యులు ప్రొఫెసర్ ఎం. నవీన్. డాక్టర్ రామ్ భాస్కరరాజు, డాక్టర్ శ్రీనాథ్ మరియు హైదరాబాదులోని ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్శిటీకి చెందిన ఎక్స్టర్నల్ మెంటెర్ ప్రొఫెసర్ శారద తదితరులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

అన్ని పాఠశాలల్లో వసతులు, సౌకర్యాలు కల్పిస్తున్నాం

జెడ్పి హెచ్ఎస్ స్కూల్ తనిఖీ

విద్యార్థులకు ప్రశ్నలు అడిగి సామర్థ్యాన్ని పరీక్షించిన కలెక్టర్



వెంకటపూర్, జూలై 29 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కావలసిన వసతులు, సదుపాయాలు కల్పిస్తున్నామని, జిల్లా యంత్రాంగం తరఫున ఎటువంటి సహకారమైన అందిస్తామని, ఈ విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ఫలితాలను ఆశిస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం వెంకటాపూర్ మండలం పాలంపేట జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ 9వ, 10 వ తరగతి విద్యార్థుల పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ లను పరిశీలించి, విద్యార్థులకు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని పరీక్షించారు. విద్యార్థులు ఉత్సాహంగా కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం చేశారు. అనంతరం పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు వచ్చాయా అని ఆరా తీశారు. ప్రభుత్వ బడులలో మెరుగపడిన సదుపాయాలు, నాణ్యమైన విద్యా బోధన గురించి వివరిస్తూ, విద్యార్థుల ప్రవేశాలు గణనీయంగా జరిగేలా చొరవ చూపాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో మధ్యాహ్నం భోజనం అందించాలని, ఆహారం తయారు చేసే సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. బడి వయసు గల పిల్లలు ఎవరు బడి బయట ఉండకూడదని, బడి వయసు పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి పాఠశాలలు చేర్పించాలని తెలిపారు. విద్యార్థుల పఠన సామర్థ్యం, ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. తరుచూ బడికి గైర్హాజర్ అయ్యే విద్యార్థులను గుర్తిస్తూ, క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పాలంపేటలోని రామప్ప రిజర్వాయర్, తుమ్ ను పరిశీలించి వివరాలను అధికారులతో కలెక్టర్ అడిగి తెలుసుకొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ ప్రభాకర్, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ రాజి రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# పరకాల పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల, జూలై 28 (తీన్మార్ న్యూస్): మంగళవారం పరకాల పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణం నందు ఒక జె సి బి,6 స్వచ ఆటోలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ స్టాల్స్ ను అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన మరియు అమ్మకాల సందర్శన స్టాల్ ను పరిశీలించారు. అంతకముందు వన మహోత్సవంలో భాగంగా అధికారులతో కలిసి మొక్కలను నాటారు. అనంతరం మున్సిపల్ కార్మిక సిబ్బందికి బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కేంద్రంగా అభివృద్ధి చెందాల్సిన పరకాల గత పాలకుల వైఖరి వల్ల నిరాధారణకు గురైంది అని అన్నారు. పరకాల పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కృషి చేస్తున్నానన్నారు. పరకాలలో స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేయబోతున్నామని, త్వరలో సెట్విన్ రాబోతుందని అన్నారు.టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో డిపిఆర్ ద్వారా అభివృద్ధి చేస్తున్నామన్నారు. త్వరలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే నలభై కోట్లతో డ్రైనేజీ, దాదాపు 11 కోట్లతో రోడ్ల అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రజల సహకారంతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలు పరిశుభ్రత పాటించి పారిశుద్ధ్యంను పరిష్కరించడంలో భాగస్వాములు కావాలన్నారు. పరకాలకు పూర్వ వైభవం తీసుకురావడంలో ప్రజలు సహకరించాలని అన్నారు.గత పాలకుల మోసపూరిత మాటలతో పరకాల పట్టణం వెనుకబడిందన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నివాస గృహాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు సరఫరా, రైతు భరోసా, 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ, యువతకు రాజీవ్ యువ వికాసం, మహిళలకు వడ్డీ లేని రుణాలను, ఇతర సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

# కెజిబివి, మండల పరిషత్ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్



మహబూబాబాద్ జిల్లా, జూలై 29 (తీన్మార్ న్యూస్): మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పట్టణంలోని కె.జి.బి.వి, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాటశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ కె.జి.బి.వి లోని విద్యార్థుల యొక్క అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క చదువు పై ప్రత్యేక దృష్టి సారించి తగిన శ్రద్ధతో చదువు నేర్పించాలని అన్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి ప్రతిభా పాటవాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సిలబస్ ను షెడ్యూల్ వారిగా పూర్తి చేసి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో చెప్పాలని అన్నారు. అవసరమైన పరిక్షలు నిర్ణీత సమయంలో నిర్వహించి వారి లోని సృజనాత్మకతను వెలికి తీయాలని అన్నారు. నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదుల యొక్క పనులను పరిశీలించి వెంటనే పూర్తి చేయాలన్నారు. వంటశాలను, స్టోర్ గది ని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని, వేడి వేడిగా పరిశుభ్రమమైన భోజనాన్ని అందించాలని అన్నారు. స్టోర్ గదిని పరిశీలించి విద్యార్థులకు స్వచ్ఛమైన కూరగాలతో వంట వండిపెట్టాలని, కుళ్ళిన పదార్థాలు ఉంటె అట్టి వాటిని తీసివేయాలని ఎట్టి పరిస్థితుల్లో అలసత్వాన్ని ఉపేక్షించేది లేదని నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అన్నారు. అనంతరం ఇందిరానగర్ లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాటశాలను, అంగన్ వాడీ సెంటర్ ను తనిఖీ చేసి విద్యార్థుల బోజనాన్ని స్వయంగా రుచి చూసి పరిశీలించారు. విద్యార్థులకు వేడి వేడి గా రుచికరమైన భోజనాన్ని అందించాలని అన్నారు. పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం, విద్యా ప్రమాణాలు, వసతుల గురించి కలెక్టర్ తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల సంఖ్య, వసతులు, విద్యా ప్రమాణాలు వంటి అంశాలను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ తనిఖీ లో కలెక్టర్ వెంట డి.ఈ.ఓ. డా. రవీందర్ రెడ్డి, కె.జి.బి.వి ప్రిన్సిపాల్, అంగన్ వాడీ టీచర్ తదితరులు ఉన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి



గీసుగొండ, జూలై 29 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా గీసుగొండ మండలం కొమ్మల శ్రీ లక్ష్మినర్సింహా స్వామి గుడి.ఆర్చి గేట్ నుండి గుట్ట వరకు నిర్మించనున్న డబుల్ రోడ్డు పనులకు. (కోటి 45 లక్షలు) కొమ్మల ఆర్చ్ వద్ద మరియు బొడ్డుచింతలపల్లి నుండి నాగయ్యపల్లి వరకు ( ఒక కోటి 93 లక్షలు రూపాయలు) అలాగే బొడ్డుచింతలపల్లి నుండి బాలయ్యపల్లి వరకు (కోటి యాభై లక్షలు) నిర్మించనున్న బీటి రోడ్డు పనులకు బొడ్డు చింతలపల్లి గ్రామంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకుల చేతుల్లో గ్రామాల్లో అభివృద్ధి నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన గ్రామాలు నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.రాబోయే రోజుల్లో ప్రజలందరి సహకారంతో నియోజకవర్గంలోని గ్రామాలు మరింత అభివృద్ధి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూలై 29 (తీన్మార్ న్యూస్): విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం కాళేశ్వరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో కాళేశ్వరం గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు కోలా శాన్వి, గంట హరిచందన, నాగుల తులసి రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలకు ఎంపికైన సందర్భంగా శాలువాతో సన్మానించారు. జూలై 1న హైదరాబాద్లో హకీంపేట క్రీడా పాఠశాలలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో పాల్గొన్న మన జిల్లా నుండి విద్యార్థులు ఎంపికకావడం పట్ల ఆయన అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. కాళేశ్వరం గ్రామానికి చెందిన ఈ ముగ్గురు విద్యార్థులు అథ్లెటిక్స్ విభాగాల్లో ప్రతిభ కనబరిచారని తెలిపారని తెలిపారు.

# బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూలై 29 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెగొండ మండల కేంద్రంలోని ఎం.జె.పి.టి.బి.సి.డబ్ల్యూ.ఆర్.ఎస్ బాలుర వసతి గృహం మరియు పాఠశాల పరిసరాలను మండల ప్రత్యేక అధికారి ఎడ్ల సునీల్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్శనలో జిల్లా కలెక్టర్ సూచించిన ప్రకారం, క్రింది అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు అందించబడే ఆహార మెనూ మరియు నాణ్యత, మానవరహిత తాగునీటి సరఫరా మరియు పనితీరు, ఫుడ్ కమిటీ కార్యకలాపాలు మరియు సమీక్ష, వంటశాల పరిసరాల పరిశుభ్రత మరియు వంట సామాగ్రి భద్రత,

టాయిలెట్ల పరిశుభ్రత, ఉపాధ్యాయుల హాజరు శాతం పరిశీలన, విద్యార్థుల ఆరోగ్య నిర్వహణ కోసం మెడికల్ ఆఫీసర్ సూచనలు మండల ప్రత్యేక అధికారి, ప్రభుత్వం నిర్దేశించిన అన్ని రకాల ప్రామాణిక ప్రక్రియలు (SOPs) పాటించాలని, అలాగే పాఠశాల మరియు హాస్టల్ పరిసరాలను ఎప్పుడూ శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

# పీహెచ్ సిలలో డాక్టర్లు అందుబాటులో ఉండాలి

ఏఎన్ఎం.. ఆశ వర్కర్లు సమయపాలన పాటించాలి

మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలి

చెరువుల సమీప ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రైతులకు యూరియా అందించుటలో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం కృషి చేయాలి

పిల్లలతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





వరంగల్ జిల్లా, జూలై 29 (తీన్మార్ న్యూస్): మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంగెం మండలం కాపుల కనపర్తి పి హెచ్ సి, గవిచెర్ల ఇందిరమ్మ ఇండ్లు, నెక్కొండ మండలం అప్పలరావుపేట్ ఊర చెరువు, వెంకటాపూర్ పెద్ద చెరువులను, నెక్కొండ జిల్లా పరిషత్ హై స్కూల్, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ తనిఖీలో డాక్టర్స్ ఏఎన్ఎం విధులకు ఆలస్యంగా రావడం పై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పీహెచ్ సి లో కాలం చెల్లిన మందులు ఉండడం పట్ల డాక్టర్ పై చర్యలు తీసుకోవలసిందిగాడీఎం అండ్ హెచ్ ఓ సాంబశివరావు ను ఆదేశించారు. గవి చర్లలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఇందిరమ్మ యాప్ లో లబ్ధిదారుల ఇండ్లకు చెల్లించవలసిన రూపాయల మంజూరుకు విడతల వారిగా అప్లోడ్ చేసే ప్రక్రియ ను స్వయంగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లకు వినియోగించే గ్రావెల్, ఐరన్ ఇసుక, సిమెంట్ లేబర్, మేస్త్రి చార్జీలను ప్రభుత్వం నిర్ణయించిన ధరలనే చెల్లించాలని జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు సూచించారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట్ ఊర చెరువు, వెంకటాపూర్ పెద్దచెరువుప్రాంతాల్లో గతంలో ఆర్టీసీ బస్సుచెరదలో చిక్కినప్రాంతాన్ని తనిఖీ చేశారు. చెరువుల చుట్టుప్రక్కన ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్నెంబర్ 1800 425 3424 కు సంప్రదించాలని ప్రజలకు సూచించారు. అనంతరం నెక్కొండ జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారంగా మధ్యాహ్న భోజనం తయారు చేయడం లేదని జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు కారణమైన ఇన్చార్జిటీచర్ పైచర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ మధ్యాహ్నం భోజనం చేశారు. 8, 9 ,10వ తరగతి విద్యార్థుల ఇంగ్లీష్, హిందీ, తెలుగు భాషలపాఠ్యాంశాలనువిద్యార్థులచే చదివించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. నాణ్యమైన విద్య అందించేందుకు ప్రతి టీచర్ కృషి చేయాలన్నారు. లైబ్రరీ ఏర్పాటు చేసి పుస్తకాల ను పిల్లలకి అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రస్తుత టెక్నాలజీ (AI) ఆర్టిఫిసియల్ ఇంటెలిజెంట్ ద్వారా విద్యాబోధన అందించాలని ప్రధానోపాధ్యాయులు రంగారావు ను ఆదేశించారు. మిడ్ డే మీల్స్ లో ఉపయోగించే ఉప్పు కారం తదితరాలను క్వాలిటీ టెస్టింగ్ కి పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పిల్లలకి పౌష్టిక ఆహారంతో పాటు నాణ్యమైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు. టీచర్లు, విద్యార్థుల హాజరును పరిశీలించారు. విద్యార్థుల హెల్త్ గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆరోగ్య వివరాలు నమోదు చేసే హెల్త్ కార్డ్స్ లను ఇవ్వాలని డిఎంహెచ్ ఓకు సూచించారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషలను అలవాటు చేయడంలో వారంలో ఒక రోజు ఒక భాష మాట్లాడే విధంగా ప్రణాళికలు చేసినచో పిల్లలకు లాంగ్వేజ్ పైన పట్టు సాధించగలుగుతారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. నెక్కొండ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని తనిఖీ చేసి రైతులకు అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామి రెడ్డి , జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సాంబశివరావు, నెక్కొండ తహసిల్దార్ ఎంపీడీవో లు, నెక్కొండ ఎంఈఓ రత్నమాల తదితరులు ఉన్నారు.

# అధైర్యపడవద్దు అండగా ఉంటాం

అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి అందరిని ఆదుకుంటాం

కొండాయి దొడ్ల మల్యాల ప్రజల మనోభావాలకు అనుగుణంగా పనిచేస్తాం

మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు



ఏటూరు నాగారం, జూలై 29 (తీన్మార్ న్యూస్): మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ఏటూరు నాగారం మండల పార్టీ ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో కొండాయి గ్రామం లో ఉన్నా. SC కాలని హరిజన వారు జంపన్న వాగు పై రోడ్డు తెగడంతో ఇంటి స్థలాల కోసం దొడ్ల గ్రామ శివారు అడవిలో గుడిసెలు వేసుకొని ఉన్నా విషయం మంత్రి సీతక్క దృష్టికి పోవడంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను వారి వద్దకు పోయి వారి సమస్యలను అడిగి తెలుసుకోమని ఆదేశించగా సీతక్క ఆదేశాల మేరకు అక్కడికి ఫారెస్ట్ అధికారులు, పోలీస్ అధికారులు తహసిల్దార్ అధికారులు ఉన్నతాధికా యంత్రాంగంతో కలసి కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు పోవడం జరిగింది. పార్టీ నాయకులు వారితో మాట్లాడుతూ మంత్రి సీతక్క మీకు అందరికీ నాయం చేస్తారని అదేవిధంగా మీరు అందరూ కలిసి ఎక్కడైతే కొండాయి గ్రామస్తులు అందరూ కలిసి ఇల్లు కట్టుకుంటారో చెప్పమని ముందుగా అడిగినారని అందరూ కూడా ఒక దగ్గరా కట్టుకుంటామంటే రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి 15 ఎకరాల భూమిని కొండాయి గ్రామస్తుల ఇండ్లకు కేటాయించడం జరిగిందని, మరల గ్రామస్తులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కొంత విరామం ఏర్పడిందని, మళ్లీ మినీ గోవిందరాజుల జాతర సందర్భంగా ప్రజలందరితో మాట్లాడితే ఒకే దగ్గర కట్టుకుంటామంటే కొండాయి మల్యాల వారికి 220 ఇందిరమ్మ ఇండ్ల పేర్లను మంజూరు కి కలెక్టర్ కి మంత్రికి పంపించడం జరిగిందని ఇల్లు కూడా ఈ దసరాకు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఇంతలోనే కొండాయి గ్రామస్తులు ఎస్సీ కాలనీ వారు ఇలా రావడం చాలా బాధగా ఉందని కనుక వారికి ఒక దగ్గర ఇంటి స్థలాలు కేటాయించేందుకు అధికారులతో మాట్లాడి చేస్తామని అన్నారు. 2023 లో జంపన్న వాగు ఉధృతికి కొంతమంది దొడ్ల గ్రామస్తులు ఇల్లు లోకి నీళ్లు వచ్చి 35 నుండి 40 వరకు ఇల్లు కూడా దెబ్బతిన్నాయని వారికి కూడా ఇంటి స్థలాలు కేటాయించేందుకు మంత్రి సీతక్క దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోతామని వారందరికీ కూడా ఇంటి స్థలాలు వచ్చే విధంగా చేస్తామని అన్నారు అన్నారు. సీతక్క కొండాయి గ్రామస్తులకు రహదారి కోసం బ్రిడ్జి కోసం 16 కోట్ల 50 లక్షలు తోని బ్రిడ్జిని సాంక్షన్ చేయడం జరిగిందని వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని 15 ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందని అదేవిధంగా ఇందిరమ్మ ఇంట్లో కూడా దసరాకు 220 ఇండ్లు మంజూరు చేశారని మరలా ఇలా రావడంతో మళ్లీ ఆలోచిస్తున్నారని తెలిపారు.కనుక ఎవరు చెప్పినా మాటలు వినకుండా ఉంటే అధికారులతో మాట్లాడి మీకు న్యాయం జరిగే విధంగా చేస్తామని తెలియజేసినారు కాంగ్రెస్ పార్టీ నాయకుల మాట విని అందరు కూడా తమ ఇండ్లకు పోయారని తెలిపారు ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరు కూడా కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు MD ఖలీల్ ఖాన్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, యూత్ జిల్లా కార్యదర్శి MD గౌస్, ST సెల్ మండల అధ్యక్షుడు చేల వినయ్ కుమార్, PACS డైరెక్టర్ వంగపండ్ల రవి, ఉపసర్పంచ్ మహేష్, తిప్పనపల్లి రవీందర్, అనిల్ , అన్వర్, ఆలం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల కళాశాల సూర్యాపేట నందు ఇంటర్ స్పాట్ అడ్మిషన్స్

జూలై 31 నుండి స్పాట్ కౌన్సిలింగ్

గురుకుల ప్రధానాచార్యులు జి వి విద్యాసాగర్

సూర్యాపేట జిల్లా, జూలై 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల చివ్వేంల ఎట్ సూర్యాపేట, సూర్యాపేట జిల్లా నందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ మరియు బైపీసీ లో పరిమిత ఖాళీలకు గాను కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ నెల 31న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు జి వీ విద్యాసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి -2025 పదవ తరగతిలో మొదటి సారి పాస్ అయినటువంటి విద్యార్థుల నుండి 31 వ తేదీ రోజు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల చివ్వేంల ఎట్ సూర్యాపేట కళాశాలలో ఉదయం 9:00 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు అప్లికేషన్లు స్వీకరించబడును, మధ్యాహ్నం 2:00 తర్వాత మెరిట్ ప్రకారం స్పాట్ అడ్మిషన్స్ కౌన్సిలింగ్ నిర్వహించబడుతుందని తెలియజేశారు. అడ్మిషన్ కోరు విద్యార్థుల ఒరిజినల్ కుల, ఆదాయ సర్టిఫికెట్స్, ఎస్ ఎస్ సి ఆన్లైన్ మెమో, టీసీ, స్టడీ కండక్ట్ లతో పాటు ఆధార్ మరియు రేషన్ కార్డు ఉన్నచో రేషన్ కార్డు జిరాక్స్ మరియు మొదలైనవి జిరాక్స్ కాపీలతో హాజరు కాగలరు. లొకేషన్ మరియు ఇతర వివరాలకు నెంబర్ 7995010665 నిసంప్రదించవచ్చు.

# నాసా-ఇస్రో నిసార్ మిషన్‌కు కౌంట్‌డౌన్ ప్రారంభం



న్యూ ఢిల్లీ, జులై 29 (తీన్మార్ న్యూస్): నేడు ప్రయోగించనున్న నాసా -ఇస్రో సింథటిక్ ఎపర్చర్ రాడార్ కోసం 27 గంటల 30 నిమిషాల కౌంట్‌డౌన్ ఈ మధ్యాహ్నం 14:10 గంటలకు ప్రారంభమవుతుంది. నిసార్ అనేది భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మరియు యూఎస్ నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ ల మొదటి ఉమ్మడి ఉపగ్రహ మిషన్. నిసార్ ను ఇస్రో యొక్క జియోసింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్-%ఖీ%16 ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుండి నేడు సాయంత్రం 4:40 గంటలకు ప్రయోగించనున్నారు. సూర్య- సమకాలిక ధ్రువ కక్ష్యలో ఉపగ్రహాన్ని ఉంచడానికి జీఎస్ఎల్వి రాకెట్‌ను ఉపయోగించడం నిసార్ మిషన్ మొదటిసారి, ఇది విభిన్న అంతరిక్ష కార్యకలాపాలకు మద్దతు ఇవ్వడంలో ఇస్రో యొక్క పెరుగుతున్న సాంకేతిక అధునాతనతను సూచిస్తుంది. నిసార్ ఉపగ్రహ మిషన్ మొదటి డ్యూయల్-బ్యాండ్ రాడార్ ఉపగ్రహం మరియు జీఎస్ఎల్వి యొక్క మొదటి ప్రయోగం 98.4 డిగ్రీల వంపుతో 743-కి.మీ సూర్య-సమకాలిక కక్ష్యలోకి అని ఆకాశవాణి ప్రతినిధి నివేదించారు. ఇది ఇస్రో మరియు నాసా మధ్య ఒక అద్భుతమైన సహకారం, రెండు అంతరిక్ష సంస్థల సాంకేతిక బృందాల మధ్య దశాబ్ద కాలంగా బలమైన సాంకేతిక సహకారాన్ని ప్రదర్శిస్తుంది. ఈ ఉమ్మడి భూమి పరిశీలన మిషన్ భూమి మరియు మంచుపై మార్పులను ట్రాక్ చేయడం, ప్రకృతి వైపరీత్యాలను గుర్తించడం మరియు వాతావరణ అధ్యయనాలు మరియు విపత్తు ప్రతిస్పందన కోసం కీలకమైన డేటాను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరం

స్కానింగ్ సెంటర్ లపై ఆకస్మిక తనిఖీ చేపట్టాలి

వైద్యాధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి

కమిటీని ఆదేశించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




జనగామ జిల్లా, జూలై 29 (తీన్మార్ న్యూస్): మంగళ వారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం-1994 పై నిర్వహించిన సమీక్షలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ డిసిపి రాజమహేంద్ర నాయక్ లు వైద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ మల్లిఖార్జున రావు వివరిస్తూ జిల్లాలో 30 స్కానింగ్ సెంటర్ లు పనిచేస్తున్నాయన్నారు. నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, బోర్డ్ ప్రదర్శించక పోయినా, వాటిపై స్కానింగ్ ధర లు పేర్కొనక పోయినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించామన్నారు. అంతేగాక స్కానింగ్ సెంటర్ లో మొదటి సారి తప్పు చేస్తే 10వేల జరిమానా తో పాటు 1సంవత్సరం జైలు శిక్ష, రెండవసారి తప్పు చేస్తే 50 వేలు జరిమానా 3 సంవత్సరం లు జైలు శిక్ష, మూడవసారి తప్పు చేస్తే 2లక్షలు జరిమానా తో పాటు 5సంవత్సరం లు జైలు శిక్ష ఉంటుందని తెలియజేసామన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వైద్యాధికారులు స్కానింగ్ సెంటర్ లపై పర్యవేక్షణ చేయాలన్నారు. పోలీస్ అధికారులు నిఘా పెంచాలన్నారు. ప్రధానంగా పాలకుర్తి వంటి మారుమూల ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలన్నారు. ఆయుర్వేదిక్ మందులు విక్రయాలలో వైద్యులు ఉండాలని, అనుమతి పొందాలన్నారు. గైనకాల జిస్ట్, రేడియాలజిస్ట్ వైద్యులు స్కానింగ్ సెంటర్ లలో విధులు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరికి ఒక రిపోర్ట్ ఫామ్-ఎఫ్ ద్వారా ప్రతి నెల 5వ తేదీన అందజేయాలన్నారు. స్కానింగ్ వివరాల నివేదికలను ఆన్లైన్ చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఎం సి హెచ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ అశోక్, టిబి ప్రాజెక్టు ఆఫీసర్ కమలహాసన్, ఇమ్యునైజేషన్ ఆఫీసర్ స్వర్ణకుమారి, ఉమెన్స్ డెవలప్మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిజినల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజలకు అవహాణ కల్పించిన డాక్టర్ హిమా బిందు



కొత్తపల్లిగోరి, జులై 29 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గోరి మండలంలోని కొత్తపల్లి కె గ్రామపంచాయతీలో సిజినల్ వ్యాధులపై వీధి వీధిన తిరుగుతూ అవగాహన కల్పించిన డాక్టర్ హిమాబిందు, అలాగే నీటి నిల్వలో ఉన్న చోట తక్షణమే తొలగించే విధంగా సూచనలు చేసి మురుగు నీటి నిల్వవల్ల మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ లాంటి జబ్బులు వచ్చే అవకాశం ఉన్నది, కావున గడపగడపకు తిరిగి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. దాదాపుగా 40 మందికి పైగా మందులు పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ రాము, వేణు, ఏఎన్ఎం శాంత గారు ఆశా వర్కర్స్ రజిత, లత, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# ధర్మస్థల ఘటనపై న్యాయ విచారణ చేపట్టాలి

అంతకులను, గుడి పెద్దలైనా నేరస్తులకు శిక్షి విధించాలి

పి డి ఎస్ యు డిమాండ్

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్



హనుమకొండ కేయు, జూలై 29 (తీన్మార్ న్యూస్): మంగళవారం నాడు కాకతీయ యూనివర్సిటీ లో పి డి ఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలోపత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో పి డి ఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతు ఇటీవల కర్ణాటక రాష్ట్రంలోని ధర్మస్థల పుణ్యక్షేత్రంలో వెలుగులోకి వచ్చిన ఘటన యావత్ భారత దేశ సమాజాన్ని అతల కుతలం చేస్తుంది అన్నారు.గతంలో అక్కడ స్వచ్ఛతా (పారిశుధ్య) కార్మికుడిగా పనిచేసిన వ్యక్తి స్వయంగా పోలీస్ స్టేషన్కు వెళ్లి 1995 నుండి 2014 మధ్య అనేక మంది మహిళలు, చిన్నారుల మృతదేహాలు అక్కడ బలవంతంగా ఖననం చేయబడ్డాయని ఆ దారుణాలు చూడలేక తను అక్కడ నుండి పారిపోయి దూరంగా ఉన్నానని అయన తిరిగి వచ్చింది జులై 03న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ దారుణ ఘటనలో వంద నుండి మూడువద్దల మంది పైగా హత్యకు గురయ్యారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇన్ని నేరాలు జరిగిన క్రమంలో స్థానిక పోలీసులు ఇతర ప్రభుత్వ యంత్రాంగం ఎందుకు పసిగట్ట లేకపోయారు అని మానవ హక్కుల సంఘాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో విచారణ స్వతంత్రంగా జరగాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు. ఇందులో కొంతమంది పైన లైంగికదాడులు జరిగినట్టుగా ఫిర్యాదు చేసిన వ్యక్తి ఆరోపించారు. ఇంత పెద్ద సంఘటన జరిగిన నేపథ్యంలో ఘటనకు కారణమైన వారిని గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం. నిష్పక్షపాతమైన ప్రత్యేక దర్యాప్తు బృందం (%హ×ు%) ఆధ్వర్యంలో అన్ని కోణాలనూ పరిశీలిస్తూ, బాధితులకు న్యాయం జరగేలా చర్యలు తీసుకోవాలి. ఫోరెన్సిక్ మరియు డీఎన్ఏ పరీక్షలు పూర్తి స్థాయిలో నిర్వహించి, బాధితుల గుర్తింపు కోసం తక్షణ చర్యలు తీసుకోవాలి. ఆ సంఘటనలను దాచిపెట్టేలా ప్రయత్నించిన వ్యవస్థలపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. సనాతన వ్యవస్థల లోపాలను వెలుగులోకి తేవడానికి ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీని ఉపయోగించి దర్యాప్తు జరగాలి. బాధితుల కుటుంబాలకు సరైన న్యాయం, పునరావాసం, ప్రభుత్వ పరంగా మద్దతు లభించేలా ఉండలని పీడీఎస్యు డిమాండ్ చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కోశాధికారి పవన్ నాయకులు ప్రశాంత్, సాయి, గణేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క సంతకం దూరంలో బీసీల 42 శాతం రిజర్వేషన్లు

**బీసీ బిడ్డలకు దక్కే అరుదైన అవకాశం**

**ఛలో ఢిల్లీ కార్యక్రమానికి రూపొందించిన కార్యాచరణ**

**ఎక్స్ ఖాతా వేదికగా మంత్రి కొండా సురేఖ ఆసక్తికర ట్వీట్**



హైదరాబాద్, జులై 29 (తీన్మార్ న్యూస్): బీసీ రిజర్వేషన్ల సాధనకు ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఛలో ఢిల్లీ కార్యక్రమానికి కార్యాచరణ రూపొందించారు. దీనిపై మంగళవారం తన ఎక్స్ ఖాతా వేదికగా మంత్రి కొండా సురేఖ ఆసక్తికర ట్వీట్ చేశారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దేశంలోనే తొలిసారిగా బీసీ బిడ్డలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కే అరుదైన అవకాశం ఒక్క సంతకం దూరంలో ఉందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రపతి సంతకం చేసేలా విజ్ఞప్తి చేయడానికి బీసీ బిడ్డలరా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 5, 6, 7వ తేదీల్లో చలో ఢిల్లీ కార్యక్రమానికి హాజరు కావాలని సూచించారు. మన కోసం కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేతో పాటు ఇండియా కూటమి ఎంపీలంతా కదలి రాబోతున్నారని ట్వీట్‌లో పోస్టర్ విడుదల చేశారు. కాగా, బీసీ రిజర్వేషన్ల సాధనకు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులందరితో ఆగస్టు 6న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయాలని మంత్రి వర్గం తాజాగా నిర్ణయం తీసుకుంది. అలాగే తర్వాతి రోజు వీరంతా కలిసి దాదాపు 200 మంది ప్రతినిధులతో రాష్ట్రపతిని కలిసి బిల్లు ఆమోదం కోరుతూ వినతి పత్రం అందించనున్నారు. ప్రస్తుతం రాష్ట్రపతి అపాయింట్ కోసం రాష్ట్ర మంత్రి వర్గం ప్రయత్నిస్తోంది.

# నేటి నుండి అందుబాటులోకి రానున్న రక్త నిల్వ కేంద్రాలు

**ఆయా ఆసుపత్రులకి అందిన అనుమతి పత్రాలు**

**రక్తం కోసం దూరప్రాంతాలకు వెళ్ళే దుస్థితి నుండి విముక్తి**

**స్థానిక శాసనసభ్యుల సూచన మేరకు ప్రత్యేక కృషి చేసిన కలెక్టర్**

**జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమన్వయంతో అనుమతులను సాధించిన వైద్య సిబ్బంది**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలై 29 (తీన్మార్ న్యూస్): జిల్లాలో కేవలం కొత్తగూడెం భద్రాచలంలో మాత్రమే రక్త నిధి కేంద్రాలు ఉండగా ఇప్పుడు నూతనంగా అశ్వారావుపేట, మణుగూర్ ఏరియా ఆసుపత్రులలో సైతం రక్త నిల్వ కేంద్రాల సేవలు అందుబాటులోకి రానున్నాయి. వాటికి సంబంధించిన లైసెన్స్ కూడా ఆయా ఆసుపత్రులకు లభించింది. అతి త్వరలో ఎల్లందు లో సైతం రక్త నిల్వ కేంద్రం సేవలు రానున్నది. ప్రస్తుతం గర్భిణి స్త్రీలు, సికిల్ సెల్ అనేమియా,తలసేమియా ఇతర రక్త హీనతతో ప్రతి నెల రక్తం ఎక్కించుకోవాల్సిన వారికి,రోడ్డు ప్రమాదాలు వంటి సందర్భంలో రక్తం కోసం మణుగూరు, అశ్వరావుపేట ఎల్లందు నుండి సమీపంలో కొత్తగూడెం , భద్రాచలం, సత్తుపల్లి లేదా పాల్వంచ వెళ్ళవలసి ఉంటుంది. కానీ ఇప్పుడు అశ్వారావుపేట, మణుగూరు ఏరియా ఆసుపత్రుల లోనే రక్తం అందుబాటులో ఉంటుంది. తద్వారా ఎమర్జెన్సీ సమయంలో తక్షణ చికిత్స అందుతుంది. గోల్డెన్ హవర్ లో చికిత్స ఇచ్చి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుంది. 2023 లో మంజూరైన ఇల్లందు , మణుగురు, అశ్వరావుపేట ఆసుపత్రుల రక్త నిల్వ కేంద్రాలు కొన్ని సాంకేతిక సమస్యలు వల్ల ప్రారంభానికి నోచుకోలేదు. ఈ సమస్యని స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా తెలుసుకున్న జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్ ప్రత్యేక చొరవ చూపి డ్రగ్ ఇన్స్పెక్టర్ కి ఆదేశాలివ్వగా ఈ రోజు అనుమతి పత్రాలు మంజూరు అయ్యాయి.

# 31న సాంఘిక సంక్షేమ గురుకులంలో స్పాట్ అడ్మిషన్లు

మహబూబాబాద్ జిల్లా, జూలై 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహబూబాబాద్ ( బాలికల) నందు 2025-26 విద్యాసంవత్సరానికి ఎంపీసీ, బైపిసి మొదటి సంవత్సరానికి ఖాళీ సీట్ల భర్తీకి జూలై 31న స్పాట్‌అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ జాక్విలిన్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. కుల, జనన, ఆదాయ ధృవీకరణ, ఎస్ ఎస్ సి మార్క్స్ మెమో ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఆధార్ జిరాక్స్ కాపీలు,పాస్పోర్టు సైజ్ ఫోటోలు తీసుకురావాలని పరిశీలన పూర్తయ్యాక అదే రోజు సాయంత్రం 4 గంటలకు ఎంపికైన విద్యార్థుల జాబితా ప్రకటిస్తామని, ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడును ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మహానగర శివారుల్లో భూముల వేలానికి సిద్ధమైన ప్రభుత్వం

**66 ఎకరాలను విక్రయించనున్న సర్కార్**




హైదరాబాద్, జులై 29 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ మహానగర శివారు ప్రాంతాల్లో భూములను వేలం వేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమైంది. ఈ మేరకు మె-ంత్తం 66 ఎకరాలను తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా విక్రయించనుంది. రాయదుర్గంలో 4 ప్లాట్లు, ఉస్మాన్ సాగర్‌లో 46 ఎకరాలతో సహా 13 ప్లాట్లను వేలం వేయాలని నిర్ణయించారు. మొత్తం 17 ల్యాండ్ పార్సిల్స్‌లోని 66 ఎకరాల అమ్మకానికి ఇటీవల టీజీఐఐసీ రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్స్‌పిలిచింది. టెండర్ దాఖలుకు ఆగస్టు 8 వరకు గడువు పెట్టింది. అదే రోజు టీజీఐఐసీ బోర్డు రూంలో టెక్నికల్ ప్రజెంటేషన్, ఆగస్ట్ 12న టెండర్ అవార్డు ఇవ్వనున్నారు. ఇందులో భాగంగా రాయదుర్గంలోని 15A/2 ప్లాట్‌కు అత్యధికంగా మార్కెట్ ధర రూ. 71.60 కోట్లని అధికారులు వెల్లడించారు. ఇక్కడ మొత్తం 7.67 ఎకరాల భూమిని వేలం వేయనున్నారు. అదేవిధంగా రాయదుర్గంలోని ప్లాట్ 19 ధర రూ. 66.30 కోట్లుగా నిర్ణయించారు. 14B/1, 14A/1 ప్లాట్ల మార్కెట్ ధరను చదరపు గజానికి రూ. 2,16,405గా ప్రకటించారు. ముఖ్యంగా రాయదుర్గంలో ఎకరం ధర గరిష్టంగా రూ. 104.74 కోట్లుగా టీజీఐఐసీ నిర్ధారించింది.

# పరకాల పట్టణం అభివృద్ధి చెందాలి

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**






హనుమకొండ జిల్లా, జూలై 29 (తీన్మార్ న్యూస్): పరకాల పట్టణం దినదినం అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం పరకాల పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో 15వ ఆర్థిక సంఘం, టైడ్ గ్రాంట్స్ ద్వారా రూ. 47.74 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన జెసిబి యంత్రం, అదేవిధంగా రూ. 87.55 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన ఆరు స్వచ్ఛ ఆటో లను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అధికారులు, స్థానికుల సమక్షంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. పారిశుద్ధ్య సిబ్బందికి ఎమ్మెల్యే, కలెక్టర్ల చేతుల మీదుగా దుస్తుల పంపిణీ చేశారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే, కలెక్టర్ మొక్కలు నాటారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మెప్మా మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫుడ్ ఫెస్టివల్ స్టాల్స్ ను ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు. మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాల స్టాల్స్ ను ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇందిరమ్మ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అనేక ప్రాధాన్య కార్యక్రమాలతోపాటు పరిశుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలకు ప్రాధాన్యత నిస్తుందన్నారు. గ్రామాలు, పట్టణ ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యతని ఇస్తుందని, ప్రజా ప్రతినిధుల బాధ్యత కూడా అని పేర్కొన్నారు. పరకాల పట్టణంలోని పలు డివిజన్లను పరిశీలించినప్పుడు 34 వేలకు పైగా జనాభా ఉన్నారని, పరకాల పట్టణం దినదినం అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. పరకాలకు చరిత్ర ఉందని అన్నారు. రజాకార్ల ఉద్యమంలో, స్వాతంత్ర్య ఉద్యమంలో ఇక్కడి నుండి పాల్గొన్న వారు ఉన్నారని గుర్తుకు చేశారు. ఇక్కడ ఉద్యమకారులు రజాకారుల చేతుల్లో ఊచ కోత కోయబడ్డారని అన్నారు. దానికి గుర్తుగా రకాల పట్టణంలో అమరధామం నిర్మించారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పరకాల పురపాలక సంఘానికి ఒక్కో స్వచ్ఛ ఆటోను 15 లక్షల వ్యయంతో కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రజలు తడి పొడి చెత్తగా వేరు చేయాలని సూచించారు. ప్రతి గ్రామం, మున్సిపాలిటీలో చెత్త, వ్యర్థాల నిర్వహణ సమస్యగా మారిందన్నారు. 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో మహిళలకు తడి పొడి చెత్త నిర్వహణకు సంబంధించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కాలనీల్లో కంపోస్టు యూనిట్ ను ఏర్పాటు చేయాలన్నారు. మహిళలకు మరిన్ని శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసి నైపుణ్యాలను పెంపొందించే విధంగా కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళలకు అందిస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరకాలకు ఇందిరమ్మ ఇండ్లు పెద్ద ఎత్తున మంజూరు చేయడం జరిగిందని, వాటి పురోగతి తక్కువగా ఉందన్నారు. ఇంకా ఇండ్ల నిర్మాణ పనులు మొదలుపెట్టనివి వంద వరకు ఉన్నాయన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించుకొని వారికి మెప్మా ద్వారా బ్యాంకు లింకేజీ రుణాలను ఇప్పిస్తామన్నారు. వారం రోజుల్లో ఇండ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టాలని, నిర్మాణ పనులు మొదలుపెట్టిన లబ్ధిదారులు త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, పరకాల పురపాలక సంఘం కమిషనర్ సుష్మ, ఆర్డీఓ డాక్టర్ కే నారాయణ, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో ఆంజనేయులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చేతి వృత్తులకు భవిష్యత్తులో విలువ పెరుగుతుంది : కలెక్టర్

**ఫర్నిచర్ ప్రొడక్షన్ అసిస్టెంట్ శిక్షణకు మొదటి బ్యాచ్ ఎంపిక**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలై 29 (తీన్మార్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువత చేతివృత్తుల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం పాల్వంచలోని ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన "ఫర్నిచర్ ప్రొడక్షన్ అసిస్టెంట్" కోర్సుపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ "కంప్యూటర్ ప్రోగ్రామ్ చేయగలదు కానీ ఫర్నిచర్ తయారు చేయలేదు. ఈ వృత్తుల్లో స్థిరత, ఆదాయం రెండూ ఉంటాయి" అని పేర్కొన్నారు. ఈ శిక్షణ పూర్తి అయిన అనంతరం నెలకు రూ.15,000 నుండి రూ.30,000 వరకు పారితోషికంతో ఉద్యోగ అవకాశాలు ఉండగా, కొందరికి రూ.1 లక్ష వరకు వేతనాలు అందే అవకాశముందని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని యువత వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో NSTI - FFSC, హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహించాయి. ఫర్నిచర్ అండ్ ఫిటింగ్స్ స్కిల్ కౌన్సిల్ (FFSC) రీజనల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ ప్రశాంత్ పీ. ఆధ్వర్యంలో శిక్షణా అవకాశాల గురించి సమగ్రంగా వివరించారు.

**డ్రాయింగ్ టెస్ట్ ద్వారా ఎంపిక - మొదటి బ్యాచ్‌కు శుభారంభం**

ఈ కార్యక్రమంలో నిర్వహించిన డ్రాయింగ్ మరియు టెస్ట్ ద్వారా మొదటి బ్యాచ్‌గా 10 మంది గిరిజన యువత ఎంపికయ్యారు. వారు NSTI హైదరాబాద్‌లో మూడు నెలల పాటు శిక్షణ పొందనున్నారు. ఎంపికైన అభ్యర్థుల వివరాలు:

1. డి. రామ్ చరణ్ (బెండలపాడు)
2. కె. జంపన్న బాబు (బొజ్జిగుప్ప రామచంద్రుని పేట)
3. కె. వెంకటేష్ (బెండలపాడు)
4. కె. అఖిల్ (ఇల్లందులపాడు తండా)
5. డి. అర్జున్ రావు (వద్దే రంగాపురం)
6. బి. రాజు (మణుగూరు)
7. బి. విష్ణువర్ధన్ (రామవరం)
8. కె. ప్రసాద్ (రామచంద్రుని పేట)
9. కె. రామకృష్ణ (బొజ్జిగుప్ప)
10. ఎస్. వీరేంద్ర గోపాలస్వామి (బెండలపాడు)

ప్రతి అభ్యర్థికి జిల్లా యంత్రాంగం ద్వారా రిజిస్ట్రేషన్ ఫీజుగా రూ.5,000 చొప్పున అందించనున్నారు.

CSR ద్వారా వసతి & భోజనం - అభిమన్య ఇంటీరియో డొనేషన్

Abhimanya Interio Pvt. Ltd. Managing Director దిలీప్ వర్మ , ఎంపికైన అభ్యర్థుల కోసం హైదరాబాద్‌లో మూడు నెలల పాటు వసతి మరియు భోజన ఖర్చుల నిమిత్తం రూ.1,12,200 విలువైన చెక్కును కలెక్టర్ కు అందజేశారు. ఈ సాయం Corporate Social Responsibility (CSR) పథకం ద్వారా చేయబడింది.

ఈ సందర్భంగా కలెక్టర్ దిలీప్ వర్మ ను ప్రత్యేకంగా అభినందించారు. FFSC Regional Skill Chapters - South Vice President ప్రశాంత్ పీ. మాట్లాడుతూ, ఫర్నిచర్ రంగంలో పాన్ ఇండియా స్థాయిలో నెలకు రూ.1 లక్ష వరకు సంపాదించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

ఈరోజు ఎన్నికైన అభ్యర్థులకు ఆగస్టు 4 తారీకు నుండి శిక్షణా తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో Skill Academy Assistant Manager అబ్బోజీ సంతోష్ చారి, మెప్మా PD రాజేష్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా కార్పెంటర్ల సంఘం అధ్యక్షుడు రామడుగు రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# యూరియాపై ప్రభుత్వం తప్పుడు లెక్కలు



**ఖమ్మం, జూలై 29:** తెలంగాణ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం అందజేస్తున్న యూరియా లెక్కలకు సంబంధించి రేవంత్ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోందని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు ఆరోపించారు. తెలంగాణకు ఖరీఫ్ సీజన్‌కు ఇప్పటివరకు 6.14 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాని కేంద్రప్రభుత్వం అందజేసిందని స్పష్టం చేశారు. ఇంకా ఎంత యూరియా కావాలంటే అంత ఇచ్చేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. రబీ సీజన్‌లో 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని.. కానీ తెలంగాణలో 12.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. ఇప్పుడు యూరియా లేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని.. రబీలో అదనంగా ఉన్న యూరియా ఇప్పుడు ఎందుకు లేకుండా పోయిందని.. ఎందుకు కొరత వచ్చిందో రేవంత్ ప్రభుత్వం పరిశీలించుకోవాలని సూచించారు. యూరియా విషయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావుకి రామచంద్ర రావు సవాల్ విసిరారు. ఆర్టీఏ చట్టం ద్వారా వివరాలు సేకరిద్దాం అని, తనది తప్పైతే రాజీనామా చేస్తానంటూ సవాల్ చేశారు. మంగళవారం ఖమ్మం జిల్లాలో రామచంద్రరావు పర్యటించారు. ఖమ్మం నగరంలో రామచంద్రరావు రోడ్ షో నిర్వహించారు. నగరంలోని సప్తపది ఫంక్షన్ హాల్‌లో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని.. అభివృద్ధి మాత్రం లేదని రామచంద్రరావు ఆరోపించారు. కేంద్రప్రభుత్వం ఇచ్చే నిధులతో ఖమ్మం జిల్లాలో కోట్లాది రూపాయల అభివృద్ధి జరుగుతోందని ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలో రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఏ ఎన్నికలైనా బీజేపీ అభ్యర్థులదే విజయమని జోస్యం చెప్పారు. ఖమ్మం జిల్లా కమ్యూనిస్టుల గడ్డ కాదని.. చాలామంది కమ్యూనిస్టులు తనకు టచ్‌లో ఉన్నారని తెలిపారు. కమ్యూనిస్టులు బీజేపీలోకి రావాలని స్వాగతం పలికారు. బీసీ రిజర్వేషన్ విషయంలో తాము చిత్తశుద్ధితో ఉన్నామని రామచంద్రరావు నొక్కిచెప్పారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆక్షేపించారు. బీసీలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఏ పార్టీలో అయినా ఆ పార్టీ నాయకుడు లేదా ముఖ్యమంత్రి స్థాయి నేతలు ఆయా రాష్ట్రాల్లో పాదయాత్రలు చేస్తారని.. కానీ కాంగ్రెస్‌లో ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ జయంతి నటరాజన్ పాదయాత్ర చేస్తున్నారని ఎద్దేవా చేశారు. దీన్ని బట్టి కాంగ్రెస్‌లో ఏం జరుగుతుందో అర్థమవుతోందని విమర్శించారు. కాంగ్రెస్‌ది బీసీ రిజర్వేషన్ కాదని.. ముస్లింల రిజర్వేషన్ అని ఆరోపించారు. కాంగ్రెస్ బీసీలను మోసం చేస్తోందని విమర్శించారు. తాము ముస్లింల రిజర్వేషన్‌కు వ్యతిరేకం కాదని క్లారిటీ- ఇచ్చారు. ముస్లింలకు ఓబీసీ రిజర్వేషన్ అమలు చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏం చేస్తుందో ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఖమ్మం, నల్గొండ జిల్లా నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పని చేయనివ్వటం లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. సీఎం రేవంత్ కుర్చీ కాపాడుకోవాడం కోసమే తన సమయాన్ని వెచ్చించాల్సి వస్తుందని, అందువల్లే మీనాక్షి నటరాజన్ పాదయాత్ర కూడా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 19 నెలలు అవుతుంది. ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదు. కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద దేశంలో ప్రతి రైతుకు డబ్బులు పడ్డాయి. ఖమ్మంలో కూడా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. తెలంగాణ, ఖమ్మం జిల్లా ప్రజలు బీజేపీ మీద విశ్వాసంతో ఉన్నారు. ఖమ్మం జిల్లాలో గెలుపే లక్ష్యంగా అందరూ పని చేయాలి' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు.

# 95 ఏళ్ల రికార్డుపై కన్నేసిన శుభమన్ గిల్



భారత్-ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో భారత యువ సంచలనం శుభమన్ గిల్ పరుగుల సునామీ సృష్టిస్తున్నాడు. ఇప్పటివరకు ఆడిన 4 టెస్టుల్లో 8 ఇన్నింగ్స్‌లలో ఏకంగా 722 పరుగులు సాధించి ఈ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఇక్కడితో ఆగకుండా ఇప్పుడు 95 ఏళ్ల నాటి డాన్ బ్రాడ్‌మాన్ అజేయ టెస్ట్ రికార్డును బద్దలు కొట్టేందుకు రెడీ అవుతున్నాడు. సిరీస్‌లోని చివరి టెస్టులో రెండు అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడితే, క్రికెట్ చరిత్రలో ఎవరికీ సాధ్యం కాని ఘనతను గిల్ సాధించగలడు. అంటే, ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా డాన్ బ్రాడ్‌మాన్‌ను వెనక్కి నెట్టి చరిత్ర సృష్టిస్తాడు. ఇంగ్లాండ్‌తో ఓవల్‌లో జరిగే చివరి టెస్ట్‌లో శుభమన్ గిల్ ఒకసారి కాదు, ఏకంగా నాలుగు సార్లు డాన్ బ్రాడ్‌మాన్‌ను అధిగమించే అవకాశం ఉంది. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒక సిరీస్‌లో అత్యధిక పరుగులు (974) సాధించిన రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన దిగ్గజ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మాన్ పేరిట ఉంది. ఈ రికార్డును ఆయన 1930లో ఇంగ్లాండ్ గడ్డపై జరిగిన యాషెస్ సిరీస్‌లో నెలకొల్పారు. ఇప్పుడు శుభమన్ గిల్ ఈ 95 ఏళ్ల పాత రికార్డును బద్దలు కొట్టడానికి కేవలం 253 పరుగులు దూరంలో ఉన్నాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ప్రస్తుత సిరీస్ చివరి టెస్ట్‌లో గిల్ ఈ అద్భుతాన్ని చేయగలడు. ఒకవేళ శుభమన్ గిల్ ఈ రికార్డును సాధిస్తే, ఓవల్ టెస్ట్‌లో అతను మొత్తం 4 సార్లు డాన్ బ్రాడ్‌మాన్ రికార్డులను బద్దలు కొట్టినట్లు అవుతుంది.ఒక టెస్ట్ సిరీస్‌లో బ్యాట్స్‌మెన్ చేసిన అత్యధిక పరుగులు 974. ఇది డాన్ బ్రాడ్‌మాన్ పేరుతో ఉంది. అయితే, గిల్ ఈ రికార్డును చేరుకోవడానికి ముందు, డాన్ బ్రాడ్‌మాన్ సృష్టించిన మరో మూడు పరుగుల రికార్డులను కూడా దాటాల్సి ఉంటుంది. డాన్ బ్రాడ్‌మాన్ 1934లో ఇంగ్లాండ్ గడ్డపై జరిగిన యాషెస్ సిరీస్‌లో 758 పరుగులు సాధించారు. ఆ తర్వాత, 1931-32లో సౌత్ ఆఫ్రికా జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వచ్చినప్పుడు డాన్ బ్రాడ్‌మాన్ 806 పరుగులు చేశారు. మళ్ళీ 1936-37లో ఇంగ్లాండ్ జట్టు యాషెస్ కోసం ఆస్ట్రేలియాకు వచ్చినప్పుడు, డాన్ బ్రాడ్‌మాన్ ఆ సిరీస్‌లోని 5 టెస్టుల 9 ఇన్నింగ్స్‌లలో 810 పరుగులు చేశారు.శుభమన్ గిల్ టార్గెట్ డాన్ బ్రాడ్‌మాన్ 974 పరుగుల రికార్డును ఛేదించడమే. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు కూడా అతడు అలా చేయాలని ఆశిస్తున్నారు. అయితే, గిల్ ఆ మార్కును అందుకుంటున్నప్పుడు, డాన్ బ్రాడ్‌మాన్ గతంలో సృష్టించిన మరో 3 రికార్డులను కూడా బద్దలు కొట్టబోతున్నాడని అర్థం. అంటే, ఇంగ్లాండ్‌తో ఓవల్‌లో జరిగే చివరి టెస్ట్‌లో గిల్ కేవలం 2 ఇన్నింగ్స్‌లు ఆడినప్పటికీ, బ్రాడ్‌మాన్ పరుగుల రికార్డులను 4 సార్లు బద్దలు కొట్టే అవకాశం ఉంది.ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో శుభమన్ గిల్ 4 టెస్టుల 8 ఇన్నింగ్స్‌లలో 90.25 సగటుతో 722 పరుగులు సాధించాడు. ఇందులో 4 సెంచరీలు కూడా ఉన్నాయి. అతని మిగిలిన ఇన్నింగ్స్‌లు కూడా అదే దూకుడుతో ఉంటే, బ్రాడ్‌మాన్ ప్రపంచ రికార్డు అయిన 974 పరుగుల మార్కును మరింత దగ్గరవుతాడు. అయినప్పటికీ, ఇంకా అవకాశం ఉంది. ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగుల రేసులో తన కంటే 4 సార్లు ముందున్న బ్రాడ్‌మాన్‌ను గిల్ ఎన్నిసార్లు అధిగమిస్తాడో చూడాలి. ఒకటి, రెండు, మూడు లేదా మొత్తం 4 సార్లు అలా చేసి 95 ఏళ్ల ప్రపంచ రికార్డును బద్దలు కొడతాడా అనేది ఆసక్తికరంగా మారింది.

# టెస్ట్ క్రికెట్‌లో రికార్డుల వర్షం కురిపిస్తున్న జడేజా



రవీంద్ర జడేజా మోకాలికి 2022 ఆగస్టులో గాయం అయింది. కానీ, ఇప్పుడు ఆయన పూర్తిగా కోలుకుని, టీమిండియాలోకి తిరిగి వచ్చి దాదాపు రెండున్నరేళ్లు అవుతోంది. తిరిగి వచ్చినప్పటి నుంచి టెస్ట్ క్రికెట్‌లో జడేజా ప్రదర్శన గురించి మాత్రమే అందరూ మాట్లాడుకుంటున్నారు. పరుగులు, వికెట్లు, హాఫ్ సెంచరీలు.. ఇలా ఎన్నో రికార్డుల్లో ఆయన పేరు ముందున్నాయి. గాయం నుంచి కోలుకున్నాక జడేజా పెద్ద పెద్ద ఆటగాళ్లపైనే పైచేయి సాధించడం విశేషం. 2022 ఆగస్టులో గాయపడిన జడేజా, 5 నెలలు ఆటకు దూరమయ్యాడు. 2023 ఫిబ్రవరిలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీతో మళ్ళీ టీమిండియాలోకి వచ్చాడు. గాయం తర్వాత ఎంత బాగా ఆడతాడో, దానికి ట్రైలర్‌గా రంజీ ట్రోఫీలో ఒక మ్యాచ్ ఆడాడు. తమిళనాడుతో జరిగిన ఆ మ్యాచ్‌లో 8 వికెట్లు తీశాడు. అందులో 7 వికెట్లు ఒకే ఇన్నింగ్స్‌లో వచ్చాయి.ఆ ట్రై మ్యాచ్‌లో బాగా ఆడిన జడేజా, టీమిండియా తరఫున టెస్ట్ క్రికెట్‌లో బరిలోకి దిగినప్పుడు కూడా తన పవర్ ఏ మాత్రం తగ్గలేదని నిరూపించాడు. గాయం నుంచి తిరిగి వచ్చి రెండేళ్లకు పైగా అవుతోంది. ఈ సమయంలో ఎప్పుడూ తన ప్రదర్శనలో తగ్గలేదు. గాయం తర్వాత అతని ఆటలో స్థిరత్వం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ స్థిరమైన ప్రదర్శన వల్ల రవీంద్ర జడేజాకు చాలా లాభం చేకూరింది. గాయం నుంచి తిరిగి వచ్చాక టెస్ట్ క్రికెట్‌లో ఆయన మూడో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్, రెండో అత్యంత విజయవంతమైన బౌలర్. అత్యధిక అర్ధ సెంచరీలు సాధించడంలో రెండో స్థానంలో ఉన్నాడు. ఒక మ్యాచ్‌లో 10 వికెట్లు తీసిన వారిలో నెంబర్ వన్గా ఉన్నాడు. అంతేకాదు, జడేజా ఇప్పుడు టెస్ట్ ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో కూడా నెంబర్ 1గా నిలిచాడు.2022 ఆగస్టులో గాయం నుంచి కోలుకున్న తర్వాత రవీంద్ర జడేజా టెస్ట్ క్రికెట్‌లో 24 మ్యాచ్‌లు ఆడాడు. వాటిలో 1301 పరుగులు చేయడంతో పాటు 88 వికెట్లు తీశాడు. ఈ సమయంలో ఆయన 11 సార్లు అర్ధ సెంచరీకి పైగా స్కోర్లు సాధించాడు (2 సెంచరీలు కూడా ఉన్నాయి). అలాగే, 2 సార్లు ఒకే టెస్ట్ మ్యాచ్‌లో 10 వికెట్లు తీసి అద్భుతం చేశాడు. గాయం నుంచి తిరిగి వచ్చిన తర్వాత, రవీంద్ర జడేజాను టెస్ట్ క్రికెట్‌లో ఆపడం కష్టంగా మారింది. అతని బ్యాటింగ్ సగటు విరాట్ కోహ్లీ, ట్రావిస్ హెడ్, బాబర్ అజామ్, మార్నస్ లబుషేన్, కేఎల్ రాహుల్, బెన్ స్టోక్స్ వంటి గొప్ప ఆటగాళ్ల కంటే మెరుగ్గా ఉంది. అలాగే, అతని బౌలింగ్ సగటు కూడా మిచెల్ స్టార్క్, నాథన్ లియోన్, మార్క్ వుడ్, క్రిస్ వోక్స్, బెన్ స్టోక్స్ వంటి బౌలర్ల కంటే తక్కువగా ఉంది.

# పిచ్ క్యూరేటర్‌తో కోచ్ గంభీర్ వాగ్వాదం



టీమ్ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్, లండన్‌లోని ఓవల్ స్టేడియం పిచ్ క్యూరేటర్ లీ ఫోర్టిస్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. 'కేవలం ఇక్కడ నువ్వు ఓ మైదాన సిబ్బంది మాత్రమే. టీమ్ఇండియాకు నువ్వేం చెప్పాల్సిన అవసరం లేదు. ఏం చేయాలో మాకు తెలుసు. కావాలంటే మీ అధికారులకు ఫిర్యాదు చేస్కో' అంటూ గంభీర్ అతడిని తీవ్రంగా హెచ్చరించినట్లు వీడియోలో కనిపిస్తోంది. అయితే, వారిద్దరి మధ్య వాగ్వాదానికి గల కారణం మాత్రం స్పష్టంగా తెలియలేదు. తెందూల్కర్ - అండర్సన్ ట్రోఫీలో భాగంగా టీమ్ఇండియా, ఇంగ్లాండ్‌ల మధ్య జులై 31 నుంచి చివరిదైన ఐదో టెస్ట్ మ్యాచ్ లండన్‌లోని ఓవల్ స్టేడియం వేదికగా జరగనుంది. ఈ క్రమంలోనే ట్రెయినింగ్ సెషన్‌లో భాగంగా జట్టు ఆటగాళ్లతో గంభీర్ నెట్స్‌లో సాధన చేయిస్తున్నాడు. ఇంతలో క్యూరేటర్? లీ ఫోర్టిస్ అక్కడికి చేరుకొని ఏదో విషయం చెప్పాడు. ఇదే వారిద్దరి మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. మాటామాటా పెరగడంతో భారత బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ కలగజేసుకొని క్యూరేటర్ లీ ఫోర్టిస్?ను కాస్త దూరంగా తీసుకుకొని వెళ్లిపోయినా, వారిద్దరి మధ్య వాగ్వాదం కాసేపు కొనసాగింది. కాగా, ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్? మీడియాలో వైరల్‌గా మారింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉండగా, ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది. దీంతో చివరి టెస్టులో విజయం సాధించి సిరీస్‌ను డ్రాగా ముగించాలని భారత్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది.అంతకుముందు లండన్?లోని భారత హైకమిషన్ నిర్వహించిన కార్యక్రమంలో టీమ్?ఇండియా కోచ్ గంభీర్, క్రికెటర్లు, ప్రవాస భారతీయులు, భారత సంతతికి చెందిన బ్రిటన్ ఎంపీలు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు. ఈ క్రమంలో మాట్లాడిన గంభీర్ ఇప్పటికే టెస్టు సిరీస్?లో ఆధిక్యంలో ఉన్న ఇంగ్లాండ్?పై ఆఖరి మ్యాచ్?లో గెలిచి సిరీస్?ను సమం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశాడు"భారత్- ఇంగ్లాండ్ మధ్య చరిత్ర ఉంది. అందుకే ఇంగ్లాండ్?లో భారత్ జట్టు పర్యటించినప్పుడు ఎల్లప్పుడూ సవాల్?గా ఉంటుంది. మేము యూకే పర్యటించినప్పుడల్లా మంచి మద్దతు లభిస్తుంది. ఈ గౌరవాన్ని ఎప్పటికీ మర్చిపోం. ఈ పర్యటనలోని ప్రతి అంశాన్ని గుర్తుంచుకుంటాం. దేనినీ తేలికగా తీసుకోం. గత ఐదు వారాలు రెండు దేశాలకు ఉత్తేజమైన క్షణాలు. ఈ సిరీస్?లోని క్రికెట్ క్వాలిటీ ప్రతి క్రికెట్ ప్రేమికుడిని గర్వపడేలా చేసిందని నేను కచ్చితంగా నమ్ముతున్నాను" అని గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డాడు.కాగా, భారత్‌తో నాలుగో టెస్టులో చివరి రోజు మాండేటరీ ఓవర్లు ఆరంభం కావడానికి ముందు ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ డ్రా కోసం ప్రతిపాదించినా భారత బ్యాటర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ అంగీకరించలేదు. దీంతో ఇంగ్లిష్ ఆటగాళ్లు భారత బ్యాటర్లతో అమర్యాదకరంగా వ్యవహరించడం పెద్ద చర్చకే దారి తీసింది.

# అద్భుతమైన స్ఫూర్తిని ప్రదర్శించింది

## 64 ఏళ్ల వయస్సులో అరంగేట్రం..




క్రికెట్ స్ఫూర్తికి, పట్టుదలకు నిదర్శనంగా 64 ఏళ్ల జోవన్నా చైల్డ్ టీ20ఐ మ్యాచ్‌లో అరంగేట్రం చేసి చరిత్ర సృష్టించింది. ప్రపంచంలోనే రెండో అతి పెద్ద వయసులో అరంగేట్రం చేసిన క్రీడాకారిణిగా నిలిచిన ఆమె, తన ఆటతో కాకుండా, తన అంకితభావంతో అందరి దృష్టిని ఆకర్షించింది. నార్వేతో పోర్చుగల్ ఆడిన మొత్తం టీ20%×% సిరీస్‌లో చైల్డ్ పాల్గొని, తన అద్భుతమైన స్ఫూర్తిని ప్రదర్శించింది. ఏప్రిల్ 7న అల్బెర్గారియాలో జరిగిన తన తొలి మ్యాచ్‌లో పోర్చుగల్‌కు ప్రాతినిధ్యం వహించిన జోవన్నా, ఫాక్లాండ్ దీవులకు చెందిన ఆండ్రూ బ్రౌన్లీ, కేమన్ దీవులకు చెందిన మాల్లీ మూర్ రికార్డులను అధిగమించింది. అయితే, జిబ్రాల్టర్‌కు చెందిన సాలీ బార్టన్ (66 ఏళ్ల 334 రోజులు) తర్వాత ఆమె రెండో స్థానంలో నిలిచింది. కేవలం 2 పరుగులు మాత్రమే చేసి అవుటైనప్పటికీ, ఆమె నిరాడంబరమైన ప్రదర్శన ఇచ్చినప్పటికీ, పోర్చుగల్ సిరీస్ విజయంలో ఆమె భాగస్వామ్యం ఎంతో కీలకం. 15 ఏళ్ల ఇష్రీత్ చీమా, 16 ఏళ్ల మరియం వసీం వంటి యువ క్రీడాకారిణులతో కలిసి చైల్డ్ ఆడటం, క్రికెట్ సమగ్ర స్వభావాన్ని, వయస్సుతో సంబంధం లేకుండా అవకాశాలను అందిస్తుందని నిరూపించింది.ఆమె ప్రదర్శన రికార్డులను బద్దలు కొట్టకపోయినా, అడ్డంకులను బద్దలు కొట్టింది. ఆమె ధైర్యసాహసాలకు సోషల్ మీడియాలో విస్తృత ప్రశంసలు దక్కాయి. జోవన్నా చైల్డ్ క్రికెట్ అరంగేట్రం కేవలం స్కోర్‌షీట్‌ను మించిందిబీ ఇది ఆట పట్ల ఆమెకున్న మక్కువకు నిదర్శనం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఔత్సాహిక క్రికెటర్లకు స్ఫూర్తినిచ్చే గొప్ప కథ. వయసు కేవలం ఒక సంఖ్య అని, స్ఫూర్తి, ప్రేమ తగ్గనంత కాలం జీవితంలోని ఏ దశలోనైనా మైలురాళ్లను చేరుకోవచ్చని ఆమె నిరూపించింది.

# భారత మహిళా చెస్‌లో నూతన అధ్యాయం



జార్జియాలోని బటూమిలో జరిగిన ఫిడే ప్రపంచ కప్ 2025 ఫైనల్స్‌లో 19 ఏళ్ల దివ్య దేశ్‌ముఖ్ భారత చెస్ చరిత్రలో అద్భుతమైన అధ్యాయాన్ని లిఖించింది. ఈ చారిత్రాత్మక విజయంతో కేవలం ఒక టైటిల్ గెలవడమే కాకుండా.. భారత మహిళా చెస్‌కు సరికొత్త దిశానిర్దేశం చేసింది. దివ్య సాధించిన ఈ విజయం మహిళా చెస్ రంగంలో మరింత మంది యువ ప్రతిభావంతులకు స్ఫూర్తినిస్తుందని గ్రాండ్ మాస్టర్ ఆర్బీ రమేష్ అభిప్రాయపడ్డారు.దివ్య దేశ్‌ముఖ్ ఫిడే మహిళల ప్రపంచ కప్ 2025 టైబ్రేకర్స్‌లో దిగ్గజ క్రీడాకారిణి కోనేరు హంపిని ఓడించి, ఈ టైటిల్‌ను గెలిచిన మొదటి భారతీయురాలిగా నిలిచింది. అంతే కాదు ఆమె దేశానికి 88వ గ్రాండ్‌మాస్టర్‌గా అవతరించింది. ఈ ఘనత సాధించిన నాలుగో భారతీయ మహిళగా (కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక, ఆర్. వైశాలి తర్వాత) ఆమె చరిత్ర సృష్టించింది.ఫిడే మహిళల ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ పూర్తిగా భారతీయ క్రీడాకారిణుల మధ్య జరిగింది. ఇది భారతీయ చెస్ క్వీన్ కోనేరు హంపి, నాగ్‌పూర్ నుంచి వచ్చిన యువ ఛాలెంజర్ దివ్య దేశ్‌ముఖ్ మధ్య జరిగింది. రాపిడ్ గేమ్స్‌లో ఒక డ్రా కాగా.. రెండో గేమ్‌లో దివ్య నల్లపావులతో అద్భుత విజయాన్ని సాధించింది. వరల్డ్ నంబర్ 5, ప్రస్తుత వరల్డ్ రాపిడ్ ఛాంపియన్ అయిన కోనేరు హంపి చేసిన చిన్న పొరపాట్లను దివ్య తెలివిగా ఉపయోగించుకుంది."దివ్య దేశ్‌ముఖ్ టాన్ జోంగ్యీ, హారిక, ఇప్పుడు హంపిని ఓడించింది. ఈ విజయం సాధించడానికి ఆమె అత్యుత్తమ ఆటగాళ్లను ఓడించింది" అని ప్రపంచ చెస్‌లో అత్యంత గొప్ప కోచ్‌లలో ఒకరైన గ్రాండ్‌మాస్టర్ ఆర్‌బీ రమేష్ మైఖేల్‌తో ప్రత్యేకంగా మాట్లాడుతూ అన్నారు. ఇంత చిన్న వయస్సులో ఈ విజయాన్ని సాధించడం నిజంగా అద్భుతమన్నారు. అనేక మంది భారతీయ చెస్ ప్రతిభావంతుల ఎదుగుదలను పర్యవేక్షించిన రమేష్.. దివ్యలో వచ్చిన మార్పు పట్ల గర్వం వ్యక్తం చేశారు. ఆమె ఇక కేవలం దూకుడుగా ఆడే క్రీడాకారిణి కాదన్నారు. ఆమె ఇప్పుడు పటిష్టమైన స్థానాలను ఆడుతోంది, ఎండ్‌గేమ్‌లను అన్వేషిస్తోందని చెప్పారు. ఒక యూనివర్సల్ ప్లేయర్‌గా మారుతోందని.. ఇది పరిపక్వతకు నిదర్శనమని కొనియాడారు. ఫిడే మహిళల ప్రపంచ కప్ 2025 విజేతగా దివ్య దేశ్‌ముఖ్ 50,000 డాలర్లు (సుమారు ?41.6 లక్షలు) ప్రైజ్ మనీ గెలుచుకుంది. రన్నరప్‌గా నిలిచిన కోనేరు హంపికి 35,000 డాలర్లు (సుమారు ?29.1 లక్షలు) లభించాయి. అయితే ఓపెన్ విభాగంలో విజేతకు 110,000 డాలర్లు లభిస్తుండగా.. మహిళా విభాగంలో సగం కంటే తక్కువ ప్రైజ్ మనీ ఉండటం గమనార్హం."టై-బ్రేక్‌లో, ఆట ఏ వైపుకైనా వెళ్లి ఉండవచ్చు, ఎందుకంటే ఇద్దరూ మంచి ఆటగాళ్లు, చాలా అలసిపోయారు. ఎవరైనా కుప్పకూలి తప్పులు చేసే అవకాశం ఉందని రమేష్ వ్యాఖ్యానించారు. "కాబట్టి దివ్య తన ఆలోచనలను అదుపులో ఉంచుకుని, చివరి తప్పు చేయకపోవడం చాలా మంచి విషయం. అటువంటి పెద్ద టోర్నమెంట్‌లో, కీలకమైన ఆటలో ఇది చాలా ముఖ్యం." అని పేర్కొన్నారు. ఆమె విజయం భారత చెస్ చరిత్రలో ఒక ముఖ్యమైన మలుపు అని కోచ్ రమేష్ స్పష్టం చేశారు.ఇంతకు ముందు కేవలం ముగ్గురు భారతీయ మహిళలు మాత్రమే గ్రాండ్ మాస్టర్ టైటిల్ ను సాధించారని.. ఇప్పుడు ఒక టీనేజర్ ఈ ఘనతను సాధించిందని కోచ్ రమేష్ వెల్లడించారు. ఇది ఒక కీలక క్షణమని.. కేవలం వ్యక్తిగత మైలురాయి మాత్రమే కాదని, దేశంలో మహిళా చెస్‌కు ఒక జ్యోతిని వెలిగించిన క్షణమని ప్రశంసలు కురిపించారు. ఏళ్లుగా పురుషుల విభాగంలో గుకేష్, అర్జున్, ప్రజ్ఞానంద వంటి టీనేజ్ సంచలనాలను భారత్ తయారు చేసింది. అయితే రమేష్ చెప్పినట్లుగా, మహిళల విభాగంలో అలాంటి స్ఫూర్తి కనిపించలేదు. "ఈ విజయం ఆ పరిస్థితిని మార్చగలదు," అని ఆయన అన్నారు. ఇది ఎక్కువ మంది బాలికలను 18 ఏళ్లు నిండకముందే గ్రాండ్‌మాస్టర్లుగా మారాలని కలలు కనేలా ప్రోత్సహిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అహ్మదాబాద్‌లో ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌గా నిలవడం నుంచి బుడాపెస్ట్‌లోని చెస్ ఒలింపియాడ్‌లో బంగారు పతకానికి సహకరించడం వరకు, దివ్య ఎదుగుదల స్థిరంగా, అద్భుతంగా ఉంది. అయితే, బటూమి 2025 ఆమెకు ఒక పట్టాభిషేకం లాంటిది. ఒక ప్రపంచ కప్ ఛాంపియన్, ఒక గ్రాండ్‌మాస్టర్, ఒక టీనేజ్ ట్రెయిల్‌బ్లేజర్‌గా దివ్య దేశ్‌ముఖ్ కేవలం ఒక ట్రోఫీని గెలవడమే కాకుండా - కొత్త తలుపులను తెరిచింది.

# కింగ్డమ్ నుంచి రగిలే రగిలే లిరికల్ సాంగ్ విడుదల

## తమిళంలో వాయిస్ ఓవర్ ఇచ్చిన సూర్య

విజయ్ దేవరకొండ ప్రధానపాత్రలో రానున్న 'కింగ్డమ్' గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కింది. భాగ్య శ్రీ బోర్సే కథానాయికగా కనిపించనున్నారు. జులై 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ప్రచారంలో భాగంగా 'రగిలే రగిలే' అంటూ సాగే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు 'మృత్యువు జడిసేలా.. శత్రువు బెదిరేలా..పద పద..' అనే పవర్‌ఫుల్ లిరిక్స్‌ను కృష్ణకాంత్ రాయగా.. సిద్ధార్థ్ బస్రూర్ ఆలపించారు. ఈసందర్భంగా చెన్నైలో ప్రీ రిలీజ్ ప్రెస్‌మీట్‌ను ఏర్పాటు-చేశారు. అందులో విజయ్ మాట్లాడుతూ హీరో సూర్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టీ-జర్‌కు వాయిస్ ఓవర్ ఇస్తారా అని అడగ్గానే అంగీకరించారని తెలిపారు. కింగ్డమ్' కథ అనుకోగానే దీన్ని తమిళంలో కూడా కచ్చితంగా విడుదల చేయాలని భావించాం. ఈ సినిమా విడుదలకు ముందు ముఖ్యంగా ఇద్దరికి కృతజ్ఞతలు చెప్పాలి. వారిలో ఒకరు హీరో సూర్య. నాకు మొహమాటం ఎక్కువ. ఎవరిని సాయం అడగలేను. 'కింగ్డమ్' తమిళ టీజర్‌కు సూర్య వాయిస్ ఇస్తే బాగుంటుందని దర్శకుడు తెలిపారు. నేను ఈ మాట అడగ్గానే సూర్య ఓకే చెప్పారు. ఆయన పవర్‌ఫుల్ వాయిస్ టీజర్‌ను మరింత పవర్‌ఫుల్‌గా చేసింది. థాంక్యూ సూర్య అన్న అని అన్నారు. ఇక రెండో వ్యక్తి మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్.. అతడు ఈ సినిమాకు ప్రాణం పెట్టాడు. ఇప్పటికీ దీని పనుల్లోనే బిజీగా ఉన్నాడు. అతడిని కిడ్నాప్ చేసి నాతోపాటే ఉంచుకోవాలని ఉంది. ఈ సినిమా విషయంలో నేను చెప్పిన అప్‌డేట్స్ కంటే అనిరుధ్ చెప్పినవే వైరల్ అయ్యాయి. ఇటీ-వల జరిగిన ఈవెంట్‌లో కూడా ఈ చిత్రం మా అందరికీ మైల్‌స్టోన్ అవుతుందని అనిరుధ్ చెప్పాడు. ఆ మాటనే ఎంతోమంది షేర్ చేశారు.
మరో రెండు రోజుల్లో 'కింగ్డమ్' మీ ముందుకురానుంది. మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను అని తెలిపారు.



# విజయవాడ వేదికగా 10న వార్-2 ప్రీరిలీజ్ వేడుక


యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ మల్టీస్టారర్ వార్ 2. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి నటిస్తున్నాడు. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లిమ్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తోంది. బాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తుండగా అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ భారీ బడ్జెట్ చిత్రం ఏడాది ఆగస్టు 14 న ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. రిలీజ్ కు గట్టిగా రెండు వారాలు ఉంది. ఇద్దరు బడా స్టార్స్ ఉన్న సినిమాకు ప్రస్తుతం ఉన్నబజ్ సరిపోదు. అందుకే తెలుగు హక్కులు దక్కించుకున్న నిర్మాత కమ్ డిస్ట్రిబ్యూటర్ వార్ 2 కోసం భారీ ఎ÷-లానింగ్ రెడీ చేస్తున్నాడు. అందులో భాగంగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు రంగం సిద్ధం చేస్తున్నాడు. కానీ ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ తో సెన్సేషన్ క్రియేట్ చేయాలనీ నాగవంశీ వ్యూహ రచన చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో విజయవాడ లో ఆగస్టు 10న వార్ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించనున్నారు. నిన్న, మొన్నటి వరకు కేవలం ఊహాగానాలు వినిపించగా ఇప్పుడు అక్కడే ఫిక్స్ చేసినట్టు- తెలుస్తోంది. ఈ వేడుకకు యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో పాటు- బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ కూడా హాజరుబోతున్నారట. అదే జరిగితే వార్ 2 ఈవెంట్ హిస్టారీ క్రియేట్ చేయడం ఖాయం.



# ఉస్తాద్ భగత్ సింగ్ క్లైమాక్స్ పార్ట్ పూర్తి



పవన్ కల్యాణ్ అభిమానులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'ఉస్తాద్ భగత్‌సింగ్' ఒకటి. పవన్ కల్యాణ్ - హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న ఈ సినిమా షూటింగ్ అప్‌డేట్‌ను నిర్మాణసంస్థ తాజాగా షేర్ చేసింది. దీని -క్లైమాక్స్ పూ-ర్తయినట్లు- తెలిపింది. పవన్ కల్యాణ్ ఎంతో అంకితభావంతో దీని షూటింగ్‌లో పాల్గొన్నారంటూ ఆయనకు కృతజ్ఞతలు చెప్పింది. ఎన్నో భావోద్వేగాలతో కూడిన ఉస్తాద్ భగత్‌సింగ్ క్లైమాక్స్ పూ-ర్తయింది. నబకాంత మాస్టర్ పర్యవేక్షణలో యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ జరిగింది. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- సీఎంగా బాధ్యతలను నిర్వర్తిస్తూనే.. మరోవైపు 'హరి హర వీరమల్లు' ప్రచారంలో పవన్ కల్యాణ్ భాగమయ్యారు. అదే మె-రుపు వేగంతో 'ఉస్తాద్ భగత్‌సింగ్' షూటింగ్‌లో కూడా పాల్గొన్నారు. ఇది ఆయన అంకితభావానికి, కష్టపడి పనిచేసే స్వభావానికి నిదర్శనమని నిర్మాణ సంస్థ తెలిపింది ఈ విషయాన్ని తెలుపుతూ సెట్‌లో పవన్, హరీశ్ శంకర్‌ల ఫొటోను పంచుకుంది. గబ్బర్ సింగ్' తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో రానున్న చిత్రం కావడంతో దీనిపై సినీప్రియులు ఎన్నో అంచనాలు పెట్టుకున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, స్పెషల్ వీడియోలు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. ఇక పవన్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా నటిస్తున్నారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.



# మహావతార్ నరసింహ అద్భుతం

## చిత్ర బృందాన్ని మెచ్చుకున్న ప్రభాస్



ప్రస్తుతం భారతీయ బాక్సాఫీస్ వద్ద పురాణగాథలకు మంచి డిమాండ్ ఉంది. తెలిసిన కథే అయినా ఆసక్తికరంగా తీర్చిదిద్ది అందిస్తే ప్రేక్షకులు ఆదరిస్తున్నారని ఇటీవల పలు సినిమాలు నిరూపించాయి. ఇప్పుడు ఇదే బాటలో పయనిస్తోంది 'మహావతార్ నరసింహ', ప్రముఖ నిర్మాణసంస్థ హోంబలే ఫిల్మ్స్ నుంచి వచ్చిన ఈ విజువల్ వండర్‌కు చిన్నా, పెద్దా అందరూ ఫిదా అవుతున్నారు. ముఖ్యంగా 3డీలో సరికొత్త అనుభూతిని పంచుతోంది. తాజాగా మూవీని చూసిన అగ్ర కథానాయకుడు ప్రభాస్ చిత్ర బృందాన్ని మెచ్చుకున్నారు. పవర్‌ఫుల్ విజన్‌తో 'మహావతార నరసింహ'ను వాస్తవంలోకి తీసుకొచ్చిన హోంబలే ఫిల్మ్స్‌కు శుభాకాంక్షలు. సినిమా నాకెంతో నచ్చింది. యానిమేషన్ రూపంలో తీర్చిదిద్దిన యాక్షన్ సన్నివేశాలు, కథాగమనం అద్భుతంగా ఉన్నాయి. ఈ అపురూప విజయం సాధించిన దర్శకుడు అశ్విన్‌కుమార్, చిత్ర బృందానికి అభినందనలని పేర్కొన్నారు. ప్రభాస్ పోస్ట్‌కు హోంబలే చిత్రబృందం స్పందించింది. సినిమాపై ఆయన అభిప్రాయంపై కృతజ్ఞతలు తెలిపింది.

# నిధి మరో పాన్ ఇండియా జాక్ పాట్..!



ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ కెరీర్ టాలీవుడ్ మళ్లీ ట్రాక్ ఎక్కేసింది. తెలుగులో మొదటి రెండు సినిమాలు అక్కినేని హీరోలతో చేసి డిజప్పాయింట్ చేసిన అమ్మడు పూరీ డైరెక్షన్ లో ఇస్మార్ట్ శంకర్ సినిమా చేసి అదరగొట్టేసింది. ఐతే ఆ తర్వాత తెలుగు సినిమాలు కాకుండా తమిళ్ లో వరుస ప్రాజెక్ట్ లు చేసింది. మళ్లీ హరి హర వీరమల్లు, రాజా సాబ్ తో తెలుగులో సందడి చేస్తుంది. సినిమాల కన్నా సినిమా రిలీజ్ టైం లో హీరోయిన్స్ చేసే సపోర్ట్ ఎక్కువ కనబడుతుంది. వీరమల్లు సినిమాకు పవన్ కళ్యాణ్ కన్నా ముందు నిధి బూస్టింగ్ సినిమాకు హెల్ప్ అయ్యింది. అందుకే నిధిని మళ్లీ మళ్లీ చూడాలని ఉందని తెలుగు ఆడియన్స్ అంటున్నారు. ఈ క్రమంలోనే అమ్మడు ఒక పాన్ ఇండియా క్రేజీ ప్రాజెక్ట్ లో ఛాన్స్ పట్టేసిందని తెలుస్తుంది. నిధి ఇప్పటికే ప్రభాస్ రాజా సాబ్ సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా కూడా అమ్మడికి మంచి బ్రేక్ ఇచ్చేలా ఉంది. నెక్స్ట్ నిధి మరో స్టార్ సినిమా అది కూడా పాన్ ఇండియా బొమ్మ లో అవకాశం అందుకుందట. నిజంగానే అది నిధికి జాక్ పాట్ అని చెప్పొచ్చు. అందులో సోలో హీరోయిన్ గా నిధికి ఆఫర్ వచ్చిందట. అది నిజంగానే అమ్మడికి లక్కీ ఛాన్స్ అని చెప్పొచ్చు. నిధి అగర్వాల్ దూకుడు చూస్తుంటే మళ్లీ తెలుగులో అదరగొట్టేలా ఉంది.



# సతీలీలావతిగా లావణ్య త్రిపాఠి

లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సతీ లీలావతి' తాతినేని సత్య ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. తాజాగా దీని టీ-జర్‌ను టీ-మ్ విడుదల చేసింది. సోషల్ మీడియాలో వచ్చే కౌంటర్స్, సరదాగా సాగే పంచ్‌లతో ఈ వీడియో నవ్వులు పూయిస్తోంది. మిక్కీ జే మేయర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463